www.prajadeevena.com

ప్రజా దీవెన

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 11 | సంచిక : 360 |ఆదివారం | 1 నవంబర్ 2026 | పేజీలు : 04 వెల ₹ 5

"మంచి, చెడు అనే ఎన్నో విష యాలు వచ్చి వెళ్ళాయి; ఈ అవ గాహన మనకు దృఢత్వాన్ని, సు స్థితత్వాన్ని, మరియు అంత ర్గత సమతుల్యతను (కేంద్రీకృత స్థితిని) ప్రసాదిస్తుంది."

"మానవ జన్మ లభించడం చాలా అరుదు. ఒకసారి మానవ జన్మ లభించినా, ఆధ్యాత్మిక మార్గం పట్ల ఆసక్తి కలగడం అంతకంటే కష్టం. కోట్లాది మందిలో చాలా కొద్దిమంది మాత్రమే ఈ మార్గంలోకి వస్తారు. ఒకవేళ ఆసక్తి కలిగినా, సరైన మార్గం, సరైన గురువు, సరైన మార్గదర్శి మరియు సరైన జ్ఞానం లభించడం అత్యంత దుర్లభం. ఎప్పుడైతే ఇవన్నీ ఒక క్రమంలో అమరుతాయో, అప్పుడు మీరు అత్యంత అదృష్టవంతులు."

- గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ



తొందరగా తొలగించండి

సర్‌ను సమూలంగా నిలిపివేయండి





వినియోగదారులకు

విద్యుత్ షాక్

నవంబరులో యూనిట్‌కు 30 పైసలు, డిసెంబరు నుంచి 50పైసల దాకా వసూలు

రాష్ట్ర వ్యాప్తంగా పెరగనున్న కరెంట్ బిల్లులు

వివరాలు 2 లో

విద్యుత్ వినియోగదారుల నుంచి ఈ నెల నుంచే ట్రూ-అప్ (అంచనాలను మించి వాస్తవికంగా అయిన వ్యయం) చార్జీల వసూలుకు డిస్కమ్‌లు రంగం సిద్ధం చేశాయి. ట్రూ-అప్ రూపంలో రూ.7,635కోట్లను వసూలు చేసుకోవడానికి విద్యుత్ పంపిణీ సంస్థలకు తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి(ఈఆర్‌సీ) అనుమతినిచ్చిన విషయం విదితమే.

మహారాష్ట్ర అభ్యంతరాలపై మంతనాలు

ముంపును తగ్గించేలా ప్రతిపాదనలు సిద్ధం చేయండి

ఇరిగేషన్ అధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదేశం



3

తుమ్మిడిహెట్టి బ్యారేజీపై మహారాష్ట్ర అభ్యంతరాలకు పరిష్కారం చూపిద్దామని నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆ శాఖ అధికారులతో అన్నారు. నిర్దేశిత లక్ష్యం మేరకు నీటిని తరలించడానికి వీలుగా ముంపును సాధ్యమైనంత మేర తగ్గించేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని వారిని ఆదేశించారు.

విపక్షాల వినూత్న నిరసన.. ఇండీ కూటమి మాక్ పార్లమెంట్

జ్ఞానేశ్‌ను వెంటనే తొలగించాలని తీర్మానం.. 6 అభియోగాలు

ఓటర్ల జాబితాలపై కేంద్రీకృత నియంత్రణ.. 'సర్'లో అక్రమాలు

గత ఎన్నికలు చట్టవిరుద్ధం.. వాళ్లు అక్రమంగా ఎన్నికయ్యారు

మోదీని మేం చూసుకుంటాం.. అధికారులు పావుగా మారొద్దు

గెలిచినవాళ్లకు ఓడిన వారికి ఒట్ల శాతంలో తేడా 3 శాతమే..

ఆదివారం ఢిల్లీ వీధులను హోరెత్తిస్తాం: రాహుల్ గాంధీ

రాహుల్‌ను 'మాక్ ప్రధాని' చేసుకోండి.. బీజేపీ ఎద్దేవా

సీఈసీపై ఆరు ప్రధాన అభియోగాలు..



కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) పక్షపాత వైఖరితో వ్యవహరిస్తోందంటూ ప్రతిపక్ష 'ఇండి' కూటమి వినూత్న నిరసనకు దిగింది. శనివారం ఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే అధికారిక నివాసంలో లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ అధ్యక్షతన 'మాక్ పార్లమెంట్' నిర్వహించింది.

నేడే ఓటు చోరీపై చలో ఢిల్లీ

ఢిల్లీలో 10 లక్షల మందితో మెగా ర్యాలీకి సిద్ధమైన విపక్షాలు

ఉదయం 10 నుంచి సాయంత్రం 5 దాకా ర్యాలీకి అనుమతి.. కాక్రోచ్ పార్టీ, వామపక్షాల మద్దతు

రేవంత్‌రెడ్డి భూ భక్షకుడు

మియాపూర్ భూముల అమ్మ కానికి కుట్ర

మియాపూర్, హయత్‌నగర్, భూపాలపల్లి భూములపై సీఎం రేవంత్ పచ్చి అబద్ధాలు: హరీశ్

'మియాపూర్' భూముల వ్యవహారంలో విజయం కేసీఆర్ సర్కార్‌దే

గతంలో బీఆర్ఎస్ హయాంలో సుప్రీంకోర్టులో 86 సార్లు వాదనలు

రేవంత్ పాలనలో 11 సార్లే వాదనలు

కోర్టుల్లో కొట్లాడి కాపాడింది బీఆరెస్సే

తానే రక్షించినట్టు సీఎం 'క్రెడిట్ చోరీ'

మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ లీడర్ హరీశ్‌రావు డిమాండ్



3

మియాపూర్, భూపాలపల్లి, హయత్‌నగర్ భూముల విషయంలో సీఎం రేవంత్‌పచ్చి అబద్ధాలు చెప్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ లీడర్ హరీశ్ మండిపడ్డారు. మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ నేతలపై తప్పుడు ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని ధ్వజమెత్తారు.



ముంచుకొస్తున్న మరో తుఫాను ముప్పు

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం నేడు తుఫాన్‌గా మార్పు.. 'మురసు'గా నామకరణం

ఎల్లుండికి మచిలీపట్నం వద్ద తీరం దాటే అవకాశం

రేపు, ఎల్లుండి మధ్యకోస్తాలో కుంభవృష్టి!

ఓడరేవుల్లో ఒకటో నంబరు సూచిక జారీ

4 వరకు మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరిక

అర్నబ్ అతి తీవ్ర తుఫాన్ సృష్టించిన విధ్వంసం నుంచి రాష్ట్రం ఇంకా కోలుకోక ముందే మరో తుఫాన్ కోస్తా దిశగా రానుంది. అర్నబ్ తుఫాన్ ఉభయ గోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాలపై విరుచుకుపడగా, రానున్న తుఫాన్ మధ్య కోస్తా జిల్లాలపై తీవ్ర ప్రభావం చూపనున్నది.


2

రంపంతో రాక్షసత్వం

క్లాసులోకొచ్చి.. రంపంతో కోసి

ఎలక్ట్రిక్ రంపంతో కోసిన రాక్షసుడు రాప్తాడు జడ్పీ పాఠశాలలో దారుణం

తీవ్రంగా గాయపడిన విద్యార్థిని



ప్రజా దీవెన, అనంతపురం : ఆమె పదో తరగతి విద్యార్థిని.. ఎప్పటిలానే ఉదయం తోటి పిల్లలతో కలిసి ఆటోలో స్కూలుకు వచ్చింది. మొదటి పీరియడ్ తర్వాత టీచర్ ఉండగానే ఓ ఉన్మాది తరగతి గది వద్దకు వచ్చాడు. ఎలక్ట్రిక్ రంపాన్ని ఆన్ చేశాడు. బయట మొక్కలు కట్ చేయడానికేమో అని టీచర్ అనుకున్నంతలోనే.. గదిలోకి ప్రవేశించాడు. 'ఏయ్.. ఎవరు నువ్వు?' అని టీచర్ ప్రశ్నించేంతలోనే.. చేతిలోని ఎలక్ట్రిక్


మిగతా 2 లో

విద్యుత్ వినియోగదారులకు షాక్

నవంబరులో యూనిట్‌కు 30 పైసలు,

డిసెంబరు నుంచి 50పైసల దాకా వసూలు

రాష్ట్ర వ్యాప్తంగా పెరగనున్న కరెంట్ బిల్లులు



ప్రజా దీవెన, హైదరాబాద్ : విద్యుత్ వినియోగదారుల నుంచి ఈ నెల నుంచే ట్రూ-అప్ (అంచనాలను మించి వాస్తవికంగా అయిన వ్యయం) చార్జీల వసూలుకు డిస్కమ్‌లు రంగం సిద్ధం చేశాయి. ట్రూ-అప్ రూపంలో రూ.7,635కోట్లను వసూలు చేసుకోవడానికి విద్యుత్ పంపిణీ సంస్థలకు తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి(ఈఆర్‌సీ) అనుమతినిచ్చిన విషయం విదితమే. నవంబరులో యూనిట్‌కు 30పైసలు, డిసెంబరు నుంచి యూనిట్‌కు 50పైసల చొప్పున వసూలు చేసుకోనున్నాయి. 29నెలల పాటు ఎస్పీడీసీఎల్, 26నెలల పాటు ఎన్పీడీసీఎల్ చార్జీలు వసూలు చేసుకునేందుకు ఈఆర్‌సీ వీలు కల్పించింది. 2022-23లో కరెంట్ కొనుగోళ్లకు రూ.5,186కోట్లు అదనంగా అయ్యాయని, ఇక 2023-24లో రెవెన్యూ ట్రూ-అప్ కింద రూ.2448కోట్ల వసూలుకు డిస్కమ్‌లు పిటిషన్లు వేయగా... ఈఆర్‌సీ ఆమోదం తెలిపింది. మొత్తం ట్రూ-అప్‌ను రూ.7,635 కోట్లకు ఆమోదించగా... ఇందులో రూ.2,214.99కోట్లను వ్యవసాయ వినియోగం ఖాతాలో చూపించారు. ఈ నిధులను ప్రభుత్వం నుంచి డిస్కమ్‌లు వసూలు చేసుకోనున్నాయి. మిగిలిన రూ.5420.23 కోట్లను డిస్కమ్‌లు వినియోగదారుల నుంచి వసూలు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందులో దక్షిణ డిస్కమ్ రూ.4222.93కోట్లు, ఉత్తర డిస్కమ్ రూ.1197.30కోట్లను ట్రూ-అప్ కింద వసూలు చేసుకోనున్నాయి. నవంబరు నుంచి ట్రూ-అప్ చార్జీలు బిల్లులో కనిపించనున్నాయి. ఈ బిల్లులను సాధారణ విద్యుత్ బిల్లులో కలపకుండా ప్రత్యేకంగా చూపించాలి. ఏ ఆర్థిక సంవత్సరానికి సంబంధించినది? ఎంత నెలవారీ వినియోగం లెక్కించారు? అనేది విద్యుత్ పంపిణీ సంస్థలు స్పష్టంగా పేర్కొనాల్సి ఉంటుంది.

యూనిట్లు అదనంగా పడే చార్జీలు

నవంబరులో	డిసెంబరులో
100 రూ.30	రూ.50
200 రూ.60	రూ.100
300 రూ.90	రూ.150

అమిత్ షా ఆగమనం రేపే

జగ్జీవన్ విగ్రహం నుంచి మహా పాదయాత్ర..

ఎంజే మార్కెట్ వద్ద కార్నర్ మీటింగ్..

ఏర్పాట్లను పరిశీలించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



ప్రజా దీవెన, హైదరాబాద్ : తెలంగాణలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పర్యటన ఖరారైంది. నవంబరు 2న మధ్యాహ్నం 2 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి రానున్న అమిత్‌షా.. అక్కడ నుంచి కాకతీయ హోటల్‌కు వెళతారు. సాయంత్రం 4 గంటలకు 'ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం.. అరాచక వాదాన్ని అంతం చేద్దాం (లోక్‌తంత్రా బచావో.. అరాచకత హటావో)' పేరుతో నిర్వహించే బషీర్‌బాగ్‌లోని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి ఎంజే మార్కెట్ చౌరస్తా వరకూ మహా పాదయాత్రలో పాల్గొంటారు. 5 నుంచి 5.30 గంటల వరకూ ఎంజే మార్కెట్ వద్ద జరిగే కార్నర్ మీటింగ్‌లో ప్రసంగిస్తారు. ఆరు గంటలకు ఢిల్లీ బయలు దేరి వెళతారు. మధ్యాహ్నం 2-4 గంటల మధ్య గల రిజర్వు సమయంలో రాష్ట్ర ప్రముఖులతో అమిత్‌షా భేటీ అవుతారని సమాచారం. కాగా, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద మహా పాదయాత్ర ఏర్పాట్లను శనివారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పరిశీలించారు. అటుపై బర్కత్‌పురాలోని బీజేపీ హైదరాబాద్ నగర కార్యాలయంలో జరిగిన సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం, ఖైరతాబాద్‌లోని సాగర్ సొసైటీ కార్యాలయంలో జరిగిన సన్నాహక సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. సర్ (ఎస్ఐఆర్)పై కాంగ్రెస్ అసత్య ప్రచారాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ గళం విప్పాలని పిలుపునిచ్చారు. ఈ మహా పాదయాత్రలో భారీ సంఖ్యల్లో ప్రజలు పాల్గొనాలన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, ప్రత్యామ్నాయం కోసం బీజేపీ వైపు ఆకర్షితులవుతున్నారన్నారు. కార్యక్రమాల్లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థినిపై ఉన్మాది దాడి

మొదటి పేజీ తరువాయి



రంపంతో ఆ విద్యార్థినిపై దాడికి దిగాడు. విచక్షణా రహితంగా కోసేశాడు. బాలిక ముఖం, చేతులు, ఛాతీ భాగం తెగి.. అక్కడికక్కడే రక్తపు మడుగులో పడిపోయింది. అడ్డుకున్న మరో విద్యార్థినిపైనా ఆ ఉన్మాది దాడికి తెగబడ్డాడు. గది అంతా రక్తం చిందింది. పుస్తకాలు రక్తపు మరకలతో నిండిపోయాయి. ఈ ఘటనతో తరగతి గదిలోని విద్యార్థులంతా భీతావహులయ్యారు. కేకలు వేస్తూ బయటకు పరుగులు తీశారు. శనివారం ఉదయం అనంతపురం జిల్లా రాప్తాడు జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన దారుణమిది. ఈ ఘటనపై ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న బాలికను ఆఘమేఘాలపై గ్రీన్ చానల్ ద్వారా బెంగళూరు తరలించింది. గాయపడిన బాలికది రాప్తాడు మండలం అయ్యవారిపల్లి కాగా, నిందితుడు ఆమెకు వరసకు అన్నయ్య అయ్యే హేమంత్(27) శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం మండలం నాగలూరుకు చెందినవాడని పోలీసులు గుర్తించారు. దాడికి కారణాలు స్పష్టంగా తెలియకపోయినా, ప్రేమ పేరుతో వేధిస్తున్నట్లు చెప్పుకొంటున్నారు.

వరసకు సోదరుడే..

రాప్తాడు మండలం అయ్యవారిపల్లికి చెందిన బాలిక పదో తరగతి చదువుతోంది. ధర్మవరం మండలం నాగలూరుకు చెందిన హేమంత్ తల్లిదండ్రులు చిన్నప్పుడే మృతిచెందారు. హేమంత్ సోదరిని ఆ బాలిక మేనమామకు ఇచ్చి వివాహం చేశారు. ఈ క్రమంలో తరచూ అయ్యవారిపల్లికి వచ్చి వెళ్లేవాడు. దురలవాట్లకు బానిసయ్యాడు. జులాయిగా తిరుగుతూ, డబ్బుకోసం కూలిపనులు చేస్తుంటాడు. చెల్లెలి వరస అయ్యే సదరు విద్యార్థిని పెళ్లి చేసుకోవాలని హేమంత్ వెంటబడుతున్నట్లు, ఆమె వ్యతిరేకించడంతో కక్ష పెంచుకుని పక్కా ప్రణాళికతో దాడిచేశాడని భావిస్తున్నారు. బాలిక నోరు తెరిస్తేగాని విషయంపై స్పష్ట త రాదని అంటున్నారు. ఈ దాడికి ముందు నాలుగైదు రోజులుగా రెక్కీ నిర్వహించాడని సమాచారం.

కూలీలా వచ్చి.. పథకం ప్రకారమే దాడి..

రాప్తాడు జడ్పీ పాఠశాలలో పలు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. నేరుగా ఒక్కడే వెళితే అనుమానిస్తారని భావించిన హేమంత్, మెటీరియల్ తీసుకుని కొందరు కూలీలు ఆటోలో రాగా, వారి వెనుకే హేమంత్ లోపలికి ప్రవేశించాడు. దీంతో అతడూ పనులకోసమే వచ్చాడని అందరూ భావించారు. పదో తరగతి గది వద్దకు ఉదయం 10 గంటల సమయంలో వెళ్లిన హేమంత్, బయటే ఎలక్ట్రిక్ రంపాన్ని ఆన్ చేశాడు. ఆ సమయంలో గదిలో పాఠాలు చెబుతున్న గణిత ఉపాధ్యాయిని రాజరాజేశ్వరి అది చూసి.. చెట్ల కొమ్మలను కత్తిరిస్తున్నారని భావించారు. అంతలోనే ఉన్మాది లోపలికి రావడంతో ఆమె ప్రశ్నించారు. 'ఏయ్.. ఎవరు నువ్వు..?' అని అంటుండగానే రంపంతో నేరుగా బాలిక వద్దకు దూసుకెళ్లిన హేమంత్, ఆమెపై విచక్షణారహితంగా దాడి చేశాడు. ముఖం, గొంతు, ఛాతీ భాగాలు తీవ్రంగా కోతకు గురయ్యాయి.

ఆమె పక్కనే కూర్చున్న మరో విద్యార్థిని అడ్డుకోబోగా, ఆమెపైనా దాడి చేశాడు. దీంతో ఆమె కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. బాలిక రక్తపు మడుగులో పడిపోగా, విద్యార్థులందరూ భయంతో పరుగులు తీశారు. అడ్డుకోబోయిన టీచర్‌నూ నిందితుడు బెదిరించాడు. రంపాన్ని తరగతి గదిలోనే పడేసిన ఉన్మాది.. బైక్‌పై పారిపోయాడు. హెచ్ఎంకు ఈ విషయం తెలిసి అక్కడికి వచ్చేసరికి గదిలో దృశ్యాలు భీతావహంగా కనిపించాయి. వెంటనే 108కు సమాచారం ఇచ్చారు. విషయం దావానలంలా వ్యాపించడంతో స్థానికులు, బంధువులు బడివద్దకు చేరుకున్నారు. బాధిత విద్యార్థులను వైద్యశాలకు తరలించారు. బాలికకు తీవ్రగాయాలు కావడంతో బయటి నుంచి ప్రైవేటు వైద్య నిపుణులను రప్పించారు. స్థానికంగా ఉన్న ఆపరేషన్ థియేటర్‌లో సర్జరీ చేయడం సాధ్యం కాదని, ప్లాస్టిక్ సర్జరీ ఓటీ అవసరమని నిర్ణయించి, బెంగళూరుకు తరలించాలని నిర్ణయించారు. ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. దాడి గురించి తెలియగానే ఎస్పీ జగదీశ్‌తో హోంమంత్రి అనిత మాట్లాడారు. సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అనంతపురం సర్వజన వైద్యశాల నుంచి బాలికను బెంగళూరుకు తరలించే క్రమంలో ముగ్గురు వైద్యులు, ఇద్దరు టెక్నీషియన్‌లను పంపించారు. హిమోగ్లోబిన్ శాతం 4కు పడిపోవడంతో ఆస్పత్రిలోనే రక్తం ఎక్కించారు. దారిపొడవునా రక్తం, ప్లాస్మా ఎక్కించేలా ప్రత్యేక బృందాన్ని పంపించారు.

రైల్వే గేట్‌మన్ చొరవతో దొరికిపోయిన ఉన్మాది

బాలికపై దాడిచేసిన అనంతరం హేమంత్ అనంతపురం నగర శివారులోని ప్రసన్నాయపల్లి మార్గంలో ధర్మవరం వైపు వెళ్లాడు. ఆ సమయంలో రైలు వస్తుండటంతో ప్రసన్నాయపల్లి గేట్‌ను మూసివేశారు. అయినా ఆగకుండా బైక్‌ను లోపలికి తీసుకుని వెళ్లడంతో గేట్‌మన్ తన సెల్‌ఫోన్‌తో అతడి ఫొటో తీశాడు. అనంతరం.. గేట్‌మన్ తీసిన ఫొటో ఆధారంగా పోలీసులు హేమంత్ అని గుర్తించారు. ధర్మవరం రైల్వేస్టేషన్‌లో అతడ్ని అదుపులోకి తీసుకున్నారు. కానీ, ఇంకా అరెస్టు చేసినట్లు ప్రకటించలేదు. దాడి ఘటన అనంతరం క్లూస్ టీమ్, ఫింగర్ ప్రింట్స్ టీమ్ రాప్తాడు ఉన్నత పాఠశాలకు చేరుకుని అణువణువు పరిశీలించింది. మొత్తం 8 భాగాలుగా డివైడ్ చేసి పాయింట్స్ సేకరించారు. ఘటనపై రెండు కేసులు నమోదు చేశారు.

లోకేశ్ ఆదేశాలతో.. బెంగళూరుకు విద్యార్థిని తరలింపు

గాయపడిన విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించేందుకు మంత్రి లోకేశ్ ఆదేశాల మేరకు బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రికి తరలించారు. ఆయన ముందుగానే మణిపాల్ ఆసుపత్రి ఉన్నత స్థాయి వైద్యవర్గాలతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. బాలికను తరలించేందుకు గ్రీన్ చానల్ ఏర్పాటు కోసం కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడారు. ఘటనపై ఎక్స్‌లో లోకేశ్ స్పందిస్తూ.. 'చిన్నారి చెల్లిని క్లాస్ రూంలో నెత్తుటి మడుగులో చూశాక కన్నీళ్లు ఆగడం లేదు. గుండె బరువెక్కింది. ఉన్మాదులను ఉక్కుపాదంతో అణచివేస్తాం. పిల్లల భద్రతపై నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తప్పవు' అని అన్నారు.

చంద్రబాబు దిగ్భ్రాంతి

అనంతపురం జిల్లా రాప్తాడు జిల్లా పరిషత్ హైస్కూలు ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల తరగతి గదిలో రంపంతో అత్యంత అమానుషంగా దాడి చేయడంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తీవ్రగాయాలపాలైన విద్యార్థిని పరిస్థితిని, అందుతున్న చికిత్స గురించి అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. నిందితుడిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అనంతరం విద్యార్థిని తల్లితో చంద్రబాబు ఫోనులో మాట్లాడి ధైర్యం చెప్పారు. ధైర్యంగా ఉండాలని, నిందితుడిని పట్టుకుని కఠినంగా శిక్షిస్తామని అన్నారు. విద్యార్థిని కాపాడుకునేందుకు అన్ని ప్రయత్నాలూ చేస్తామని హామీ ఇచ్చారు. బాలికలిద్దరికీ మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు.

అభివృద్ధికి వారు అవరోధకులు

సోషల్ మీడియాలో విష ప్రచారం

సెక్యులర్ సివిల్ కోడ్, చొరబాట్లను అరికట్టడం.. తదుపరి లక్ష్యాలు: మోదీ

భారతీయులంతా ఐక్యంగా ఉండాలి



ఏక్తానగర్ : దేశాభివృద్ధికి విపక్షం అవరోధంగా మారిందని ప్రధాని మోదీ ఆరోపించారు. శనివారం సర్దార్ పటేల్ 151వ జయంతి సందర్భంగా గుజరాత్‌లోని ఏక్తానగర్‌లో జరిగిన బహిరంగసభలో మోదీ ప్రసంగించారు. ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ విదేశీ పర్యటనలను పరోక్షంగా ప్రస్తావిస్తూ.. 'పదేళ్లకుపైగా అధికారానికి దూరంగా ఉండటంతో నిరాశా నిస్పృహలు పెరిగిపోయి ఇప్పుడిక బహిరంగంగా రంగంలోకి దిగారు. విదేశాల్లో రహస్యంగా ఎవరు ఎవరిని కలుస్తున్నారు? భారత వ్యతిరేకశక్తులు ఎవరికి మద్దతు ఇస్తున్నాయి? మన దేశ శత్రువుల భాషను ఎవరు మాట్లాడుతున్నారు?' అంటూ ధ్వజమెత్తారు. దేశాన్ని విభజించాలని కొన్ని శక్తులు కుట్రలు పన్నుతున్నాయని, విషప్రచారాలు చేస్తున్నాయని ప్రధాని హెచ్చరించారు. దేశ ప్రతిష్ఠను మసకబార్చేలా సోషల్‌మీడియాను ఆయుధంగా వాడుకుంటూ వదంతులను వ్యాపింపజేస్తున్నారని.. ఈ శక్తులకు వ్యతిరేకంగా భారతీయులంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఇంధన కొరత సమస్య తీవ్రంగా ఉందని, పలుదేశాల్లో పెట్రోల్, డీజిల్ కొనుగోళ్లపై పరిమితులు విధిస్తున్నారని మోదీ తెలిపారు. భారత్‌పైనా ఈ ప్రభావం తీవ్రంగా ఉంటుందన్న అంచనాల నేపథ్యంలో భారత్ వ్యతిరేక శక్తులు క్రియాశీలకమయ్యాయని ప్రధాని తెలిపారు. అయితే, ఇంతటి సంక్షోభంలోనూ దేశప్రజలపై ఎటువంటి ప్రభావం లేకుండా చూడగలిగామని చెప్పారు. నక్సలిజాన్ని, మావోయిజాన్ని అంతమొందించామని.. కానీ, మేధోనక్సల్స్ ముప్పు ఇంకా తీవ్రంగానే ఉందని మోదీ అన్నారు. భవిష్యత్ లక్ష్యాలను వివరిస్తూ.. 'దేశ సరిహద్దులను పటిష్ఠపర్చటం, చొరబాట్లను, జనాభాపరమైన మార్పులను అరికట్టటం, సెక్యులర్ సివిల్ కోడ్‌ను తీసుకురావటం లక్ష్యంగా భారత్ తదుపరి అడుగులు ఉంటాయి' అని మోదీ వెల్లడించారు.

మన నావిగేషన్ వ్యవస్థ మరింత దృఢం

ఎన్‌వీఎస్-03 ఉపగ్రహ ప్రయోగం విజయంపై ప్రధాని

న్యూఢిల్లీ : స్వదేశీ నావిగేషన్ ఉపగ్రహం ఎన్‌వీఎస్ -03ను విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టిన ఇస్రో శాస్త్రవేత్తలను ప్రధాని మోదీ అభినందించారు. ఈ ప్రయోగం స్వదేశీ నావిగేషన్ వ్యవస్థను బలోపేతం చేస్తుందని చెప్పారు. ఈ మేరకు శనివారం ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. "దేశీయ ఉపగ్రహ నావిగేషన్ వ్యవస్థ నావిక్‌ను బలోపేతం చేసే ముఖ్యమైన ముందడుగు ఇది. మెరుగుపర్చిన సామర్థ్యాలతో కూడిన ఎన్‌వీఎస్-03 కీలక టెక్నాలజీల్లో మన దేశ స్వావలంభనను ముందుకు తీసుకెళ్తుంది. అలాగే ప్రజలకు అవసరమైన నావిగేషన్ సేవలకు సహకారం అందిస్తుంది. మన అంతరిక్ష శాస్త్రవేత్తల అంకితభావం, ప్రతిభ దేశానికి నిరంతరం గర్వకారణంగా నిలుస్తోంది" అని పేర్కొన్నారు. రెండో తరం నావిగేషన్ ఉపగ్రహం ఎన్‌వీఎస్-03ను శుక్రవారం రాత్రి ఇస్రో జీఎస్ఎల్‌వీ-ఎఫ్18 రాకెట్ ద్వారా ప్రయోగించి నిర్దేశిత కక్ష్యలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ ఉపగ్రహం సేవలతో రియల్ టైంలో రైళ్లను, వాహనాలను, రవాణా నౌకలను మరింత కచ్చితంగా ట్రాక్ చేయవచ్చు.

ఒమర్ అబ్దుల్లాపై తిరుగుబాటు?

కశ్మీర్‌లో మంత్రివర్గ విస్తరణపై సొంత పార్టీ ఎమ్మెల్యేల అసంతృప్తి

24 మంది ఎమ్మెల్యేల సుదీర్ఘ భేటీ

సీఎం సలహాదారుడితో పాటు పలువురు మంత్రులను తొలగించాలని డిమాండ్

శ్రీనగర్ : జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా సొంత పార్టీ ఎమ్మెల్యేల నుంచి తిరుగుబాటు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. మంత్రివర్గాన్ని విస్తరించిన కొద్ది రోజుల తర్వాతనే పలు కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఒమర్ అబ్దుల్లా ఇటీవల నలుగురిని తన మంత్రివర్గంలోకి తీసుకున్నారు. అయితే పలువురు సీనియర్ శాసనసభ్యులకు క్యాబినెట్‌లో చోటు దక్కలేదు. దీనిపై పలువురు ఎమ్మెల్యేలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలో శుక్రవారం నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు సుదీర్ఘంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎంకు, పార్టీ నాయకత్వానికి ఒక అల్టిమేటమ్‌తో పాటు పలు డిమాండ్లతో కూడిన జాబితాను రూపొందించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఇందులో సీఎం సలహాదారుడు నజీర్ అస్లాంతో పాటు డిప్యూటీ సీఎం సుదీందర్ చౌధరి, పలువురు ఇతర మంత్రులతో రాజీనామా చేయించాలనేది ప్రధాన డిమాండ్‌గా ఉందని తెలిపాయి. మంత్రుల వంటి కీలకమైన నియామకాల విషయంలో సంప్రదింపులు లేకపోవడాన్ని అసంతృప్త ఎమ్మెల్యేలు ప్రశ్నిస్తున్నారు. ప్రధానమైన పార్టీ నిర్ణయాల నుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధులను నాయకత్వం పక్కనపెడుతోందని ఆరోపిస్తున్నారు.

మరింత సంప్రదింపులు చేయాలి

శ్రీనగర్‌కు చెందిన పార్టీ ఎంపీ అగా రుహుల్లా మెహదీ నవంబరు 3న రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన తర్వాత ఈ పరిణామాలు చోటుచేసుకుంటుండడం గమనార్హం. శుక్రవారం జరిగిన సమావేశానికి అధికార పార్టీకి చెందిన 18 మంది ఎమ్మెల్యేలు హాజరు కాగా.. మరో ఆరుగురు ఎమ్మెల్యేలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరై, తిరుగుబాటు గ్రూపునకు తమ మద్దతు ప్రకటించినట్లు సమాచారం. కశ్మీర్ లోయతో పాటు జమ్మూ రీజియన్‌కు చెందిన ఎమ్మెల్యేలు ఈ సమావేశంలో పాల్గొన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. రెండేళ్ల పదవి పూర్తి చేసుకున్న మంత్రులను తొలగించడం లాంటివి ఇతర డిమాండ్లలో ఉన్నాయి. ఇటీవల మంత్రివర్గ విస్తరణ మంత్రుల మధ్య కూడా అసంతృప్తికి దారితీసిందని చెబుతున్నారు. తాము పార్టీకి వ్యతిరేకం కాదని, అయితే ఇకపై పాత పద్ధతులు కొనసాగకూడదని అన్నారు. సీఎం తమ మాట విని.. పార్టీ, ప్రభుత్వ ప్రయోజనాల దృష్ట్యా మార్పులు చేయాలని అసంతృప్త ఎమ్మెల్యేల్లో ఒకరు కోరారు. కాగా, 90 మంది సభ్యులు గల జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీకి 41 మంది శాసనసభ్యులు ఉన్నారు. మరో ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఒక స్వతంత్ర ఎమ్మెల్యే, పలు ఇతర పార్టీల మద్దతుతో ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు.

జర్నలిస్టును పెళ్లాడిన ఒమర్

జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా(56) జర్నలిస్టు నిధి రజ్దాన్(49)ను వివాహం చేసుకున్నారు. తామిద్దరం శుక్రవారం వివాహం చేసుకున్నామని ఒమర్ అబ్దుల్లా సోషల్ మీడియా ద్వారా శనివారం ప్రకటించారు. శ్రీనగర్‌లో జరిగిన ఈ వేడుకలో కుటుంబసభ్యులు, సన్నిహితులు పాల్గొన్నారు. ఒమర్ అబ్దుల్లాకు ఇది రెండో వివాహం. ఒమర్ అబ్దుల్లాకు పాయల్ అనే మహిళతో 1994లో వివాహమవ్వగా వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. తాను తన భార్య నుంచి విడిపోతున్నట్లు ఒమర్ అబ్దుల్లా 2011లో ప్రకటించారు. నాటి నుంచి వీరిద్దరూ వేర్వేరుగా జీవిస్తున్నారు. ఇందుకు సంబంధించిన వివాదం ఏళ్లుగా న్యాయస్థానంలో ఉంది. అయితే, ఒమర్ అబ్దుల్లాకు పాయల్ అబ్దుల్లాతో విడాకులు మంజూరు చేస్తామని సుప్రీంకోర్టు ఈ ఏడాది జూలైలోనే ప్రకటించింది. ఆ తర్వాత 3నెలలకే ఒమర్ మరో వివాహం చేసుకున్నారు.

ఐఏఎఫ్ చీఫ్‌గా అశుతోష్ దీక్షిత్ బాధ్యతలు

అల్వాల : భారత వైమానిక దళ(ఐఏఎఫ్) 29వ చీఫ్‌గా ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకూ ఐఏఎఫ్ అధిపతిగా విధుల్లో ఉన్న అమర్ ప్రీత్ సింగ్ పదవీ విరమణ చేశారు. దాదాపు 20 రకాల యుద్ధ విమానాల (3500కు పైగా వైమానిక గంటలు)ను నడిపిన అనుభవం ఉన్న అశుతోష్ దీక్షిత్.. వైమానిక దళ చీఫ్‌గా 2028 డిసెంబరు 31 వరకూ కొనసాగనున్నారు. కాగా, వైమానిక దళంలో ఏపీ సింగ్ 42 ఏళ్ల పాటు అందించిన సేవలను ఏఐఎఫ్ ఓ ప్రకటనలో కొనియాడింది. 'ఆపరేషన్ సిందూర్'ను విజయవంతగా నిర్వహించడంలో అత్యంత కీలక పాత్ర పోషించారని పేర్కొంది. పదవీ విరమణకు ముందు ఏపీ సింగ్ ఢిల్లీలోని జాతీయ యుద్ధస్మారక స్థూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించారు.



‘శక్తి స్థల్’లో ఇందిరాగాంధీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి

ప్రజా దీవెన, న్యూఢిల్లీ : మాజీ ప్రధాని, భారతరత్న ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా న్యూఢిల్లీలో ‘శక్తి స్థల్’ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. ఏఐసీసీ అగ్రనాయకులు సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో కల్సి ఇందిరాగాంధీకి నివాళులర్పించారు. అలాగే భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) జీసాట్-ఎల్వీ-ఎఫ్18 రాకెట్ ద్వారా ఎన్వీఎస్-03 నావిగేషన్ ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించడంపై సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఇస్రో శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, సిబ్బందికి అభినందనలు తెలిపారు.

మహారాష్ట్ర అభ్యంతరాలపై మంతనాలు

ముంపును తగ్గించేలా ప్రతిపాదనలు సిద్ధం చేయండి

ఇరిగేషన్ అధికారులకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశం

ప్రజా దీవెన, హైదరాబాద్ : తుమ్మిడిహెట్టి బ్యారేజీపై మహారాష్ట్ర అభ్యంతరాలకు పరిష్కారం చూపిద్దామని నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆ శాఖ అధికారులతో అన్నారు. నిర్దేశిత లక్ష్యం మేరకు నీటిని తరలించడానికి వీలుగా ముంపును సాధ్యమైనంత మేర తగ్గించేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని వారిని ఆదేశించారు. తుమ్మిడిహెట్టిపై మహారాష్ట్ర ముఖ్యమంత్రితో జరిగిన సమావేశానికి కొనసాగింపుగా శనివారం సాయంత్రం నీటిపారుదల శాఖ కార్యదర్శి ఇ.శ్రీధర్‌తో కలిసి మంత్రి ఉత్తమ్ సమీక్ష నిర్వహించారు. 150 మీటర్ల ఎత్తుతో, 151 మీటర్ల ఎత్తుతో, 152 మీటర్ల ఎత్తుతో ముంపునకు గురయ్యే నదీ గర్భం, అటవీ భూములు, ఎకో సెన్సిటివిటీ జోన్, కోర్ ప్రాంతాలు, రెవెన్యూ భూములు, ఆవాసాలను నివేదికలో స్పష్టంగా పేర్కొనాలని, మహారాష్ట్ర అభ్యంతరాలన్నీ పరిష్కరించి.. అనుమతి సాధించాలని అన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మించి, 77 టీఎంసీలను తరలించి.. ఏడు జిల్లాల పరిధిలో 5.85 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే ఈ ప్రాజెక్టు లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో ఈఎన్‌సీ(జనరల్) రమేశ్‌బాబుతోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రంగా తెలంగాణ

తయారీ రంగంలో 7.7 శాతం వృద్ధి: మంత్రి దుద్దిళ్ల

‘మిమీ’ మ్యాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ ప్రారంభోత్సవం

యువతకు ఉపాధి కల్పించాలి: ఏపీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల

ప్రజా దీవెన, హైదరాబాద్ : ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతామని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలోని ఈ-సిటీలో రూ.200 కోట్లతో ఏర్పాటు చేసిన మిమీ (ఎంఐమీఐ) నూతన మ్యానుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. హైదరాబాద్‌కు చెందిన మిమీ సంస్థ ఇయర్‌బడ్స్, హెడ్‌ఫోన్స్, స్పీకర్లు, సౌండ్‌బార్లు తదితర ఆడియో ఉత్పత్తులను తయారు చేస్తోంది. తాజాగా వన్ 5జీ స్మార్ట్ ఫోన్‌తో మొబైల్ తయారీ రంగంలోకి మిమీ అడుగు పెట్టింది. ఈ కేంద్రాన్ని ప్రారంభించిన తర్వాత మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తయారీ రంగానికి అత్యంత ప్రాధాన్యమిస్తోందన్నారు. భవిష్యత్తు సవాళ్లను అవకాశాలుగా మలుచుకునేలా టెక్నాలజీ, ఇన్నోవేషన్, మ్యానుఫ్యాక్చరింగ్ రంగాలను అనుసంధానిస్తూ కాంప్రహెన్సివ్ ఇండస్ట్రియల్ ఎకో సిస్టమ్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. మిమీ ఫెసిలిటీ యూనిట్‌లో ప్రత్యక్షంగా, పరోక్షంగా 2,500 మందికి ఉపాధి లభించనుందని పేర్కొన్నారు. కాగా, పెట్టుబడిదారులకు తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, ప్రపంచస్థాయి పారిశ్రామికవేత్తలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీకి చెందిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర అన్నారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పారిశ్రామికవేత్తలు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు

తాగునీటి కోసం రూ.120 కోట్లు: మంత్రి సీతక్క

ప్రజా దీవెన, హైదరాబాద్ : ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడబోయే తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు మంత్రి సీతక్క తెలిపారు. సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో సింగూరు ప్రత్యామ్నాయ తాగునీటి అవసరాల కోసం రూ.120 కోట్లు, ఇతర జిల్లాల్లో తక్షణ అవసరాల కోసం రూ.కోటి చొప్పున కేటాయించినట్లు వెల్లడించారు. ఈ నిధులతో ప్రజలకు తాగునీటిని అందించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ, ప్రజారోగ్యశాఖ అధికారులతో శనివారం ఆమె టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నీటి ఎద్దడి ఎక్కువ ఉండే ప్రాంతాల్లో స్థానిక వనరులకు ప్రత్యామ్నాయంగా బోరు బావులను అద్దెకు తీసుకోవడం, ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు రవాణా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

భూములు అమ్మిన చరిత్ర కేసీఆర్‌ది: మల్లు రవి

అక్కడ ఫుట్‌బాల్ స్టేడియం ఏర్పాటు చేయాలి: వీహెచ్

ప్రజా దీవెన, న్యూఢిల్లీ : బీఆర్ఎస్ హయాంలో విలువైన భూములు అమ్మిన చరిత్ర కేసీఆర్‌దని ఎంపీ మల్లు రవి ఆరోపించారు. విలువైన భూములు ఆక్రమణదారుల చేతుల్లోకి వెళ్లకుండా కాపాడిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డిదని ఆయన గుర్తు చేశారు. శనివారం న్యూఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. మియాపూర్ భూములను తామే పరిరక్షించామని బీఆర్ఎస్ నేత హరీశ్ రావు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రేవంత్ రెండున్నరేళ్లలోనే లక్షల కోట్ల ప్రభుత్వ భూములను పరిరక్షించారని తెలిపారు. మరోవైపు మియాపూర్‌లోని 80ఎకరాల్లో ఫుట్‌బాల్ స్టేడియం, బహిరంగ సభలు నిర్వహించుకోవడానికి స్థలం కేటాయించాలని సీఎం రేవంత్‌కు తెలంగాణ బీసీ సంక్షేమ శాఖ సలహాదారుడు వి.హనుమంతరావు విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై త్వరలో ముఖ్యమంత్రిని స్వయంగా కలిసి మాట్లాడుతానని చెప్పారు.

రేవంత్ రెడ్డి భూ భక్షకుడు

కేసీఆర్‌ది భూ రక్షణ.. రేవంత్‌ది భూ భక్షణ!

మియాపూర్, హయత్‌నగర్, భూపాలపల్లి భూములపై సీఎం రేవంత్ పచ్చి అబద్ధాలు

‘మియాపూర్’ భూముల వ్యవహారంలో విజయం కేసీఆర్ సర్కార్‌దే

గతంలో బీఆర్ఎస్ హయాంలో సుప్రీంకోర్టులో 86 సార్లు వాదనలు

రేవంత్ పాలనలో 11 సార్లే వాదనలు

కోర్టుల్లో కొట్లాడి కాపాడింది బీఆరెస్సే

తానే రక్షించినట్టు సీఎం ‘క్రెడిట్ చోరీ’

బీఆర్ఎస్ నేతలపై ఆరోపణలు సిగ్గుచేటు

తీర్పు వచ్చిన వెంటనే భూముల బేరం

అబద్ధాలకు సీఎం బ్రాండ్ అంబాసిడర్

సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలి

మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ లీడర్ హరీశ్‌రావు డిమాండ్



ప్రజా దీవెన, హైదరాబాద్ : మియాపూర్, భూపాలపల్లి, హయత్‌నగర్ భూముల విషయంలో సీఎం రేవంత్‌పచ్చి అబద్ధాలు చెప్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ లీడర్ హరీశ్ మండిపడ్డారు. మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ నేతలపై తప్పుడు ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని ధ్వజమెత్తారు. మియాపూర్ భూములపై సుప్రీంకోర్టు తీర్పు వ్యవహారంలో ‘వంటంతా మేం వం డితే.. గరిట తిప్పి నేనే వండిన అంటున్నడు. తీర్పునిచ్చిన జడ్జి సంతకం తడారకముందే, జడ్జిమెంట్ కాపీ రాకముందే, మియాపూర్ భూములను అమ్మకానికి పెట్టిండు’ అని విరుచుకుపడ్డారు. ‘కేసీఆర్‌ది భూ రక్షణ అయితే.. రేవంత్‌రెడ్డిది భూ భక్షణ’ అని నిప్పులు చెరిగారు. శనివారం తెలంగాణ భవన్‌లో విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌గౌడ్, ఎమ్మెల్సీ దా సోజు శ్రవణ్, పార్టీ నేతలు ఎర్రోళ్ల శ్రీనివాస్, అభిలాష్ రంగినేని, తుంగ బాలుతో కలిసి విలేకరులతో హరీశ్ మీడియాతో మాట్లాడారు. భూములను కాపాడేందుకు కేసీఆర్ సర్కా ర్ చేసిన ప్రయత్నాలు, కోర్టుల్లో వినిపించిన వాదనలను ఆధారాలు చూపి వివరించారు. మియాపూర్ భూముల విషయంలో డాక్టర్ ప్రసాద్‌తో బీఆర్ఎస్ కుమ్మక్కయిందని, భూములమ్మి డబ్బులు తీసుకున్నదని రేవంత్‌రెడ్డి అడ్డగోలుగా మాట్లాడారని హరీశ్ మండిపడ్డారు. కానీ ప్రసాద్‌కు చెందిన భూముల వ్యవహారాన్ని మొదట బయపెట్టింది కేసీఆర్ వెంటనే స్పందించి సీఐడీ విచారణకు ఆదేశించారని, ఇద్దరు సబ్‌రిజిస్ట్రార్లను సస్పెండ్ చేశారని గుర్తుచేశారు. ఈ వ్యవహారంలో ప్రసాద్ అన్నతోసహా పార్థసారథి, పీవీఎస్ శర్మ, శ్రీనివాస్‌రావును అరెస్ట్ చేసి జైలుకు పంపింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని తెలిపారు. ఈ భూముల కు సంబంధించి లాయర్ వైద్యనాథన్‌ను నియమించి, డాక్టర్ ప్రసాద్‌కు చెందిన ట్రినిట్రి కంపెనీపై హైకోర్టు, సుప్రీంకోర్టులో కొట్లాడి గెలిచిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ఇటీవల ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పు కూడా గతంలో కేసీఆర్ సర్కార్ తెచ్చిన ఆర్డర్ ఆధారంగానేనని గుర్తుచేశారు. ‘23 సంవత్సరాలుగా జరుగుతున్న ఈ కేసులో రాష్ట్రం ఏర్పడకముందు దాదాపు 86 సార్లు సుప్రీంకోర్టులో ఈ కేసు హియరింగ్‌కు వచ్చింది. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 95 సార్లు హియరింగ్‌కు వచ్చింది. 10-07-2017న జరిగిన హియరింగ్‌కు సీఎస్ వైద్యనాథన్ హాజరయ్యారు. 6-03-2019న, 14-03-2019 న ఇలా 86 సార్లు హియరింగ్‌కు సీఎస్ వైద్యనాథన్ హాజరయ్యారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తరఫున బలమైన వాదనలు వినిపించి ఈ కేసును తుది దశకు తెచ్చారు. కేవలం తీర్పు మాత్రమే మిగిలి ఉన్నది’ అని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న కీలకమైన నిర్ణయంతోనే ‘జాగీర్ అబాలిషన్ యాక్ట్-2016’కు చట్టబద్ధత కల్పిస్తూ జూన్ 1, 2016 నాడు జీవో 45ను జారీ చేశామని గుర్తుచేశారు. దీని ఆధారంగానే ప్రసాద్‌కు చెందిన భూములను ప్రభుత్వం పరం చేయగలిగామని, ఆ తర్వాత ట్రినిట్రి జడ్జిమెంట్ ఆధారంగా సుప్రీంకోర్టులో 86 సార్లు వాదనలు వినిపించి మియాపూర్ కేసును తుదిదశకు తీసుకొచ్చామని తెలిపారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాత మూడేండ్లలో కేవలం 11 వాదనలు మాత్రమే జరిగాయన్నారు. ఈ పోలికను చూస్తే రెండు ప్రభుత్వాల నిబద్ధత అర్థమవుతున్నదని స్పష్టంచేశారు.

భూపాలపల్లి భూముల రక్షణపై దృష్టి

భూపాలపల్లి పరిధిలోని విలువైన 106 ఎకరాల అటవీ భూముల వివాదం దాదాపు నాలుగు దశాబ్దాలుగా నడుస్తున్నదని హరీశ్‌రావు తెలిపారు. 1985లోనే మొదలైన ఈ వివాదం 1994లో హైకోర్టుకు చేరిందన్నారు. 1994 నుంచి 2014 వరకు సుమారు 20 ఏండ్లపాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను పాలించిన టీడీపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈ విస్తారమైన అటవీ సంపదను కాపాడేందుకు ఎ లాం టి ప్రయత్నాలు చేయలేదని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం ఈ భూముల రక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. పక్కా ఆధారాలతో పోరాడటం వల్ల 2018లో హైకోర్టు సింగిల్ బెంచ్‌లో అనుకూల తీర్పు సాధించిందని చెప్పారు. 2021 మార్చి 19న హైకోర్టు డివిజన్ బెంచ్ మహమ్మద్ అబ్దుల్ కాసిం అనే ప్రైవేట్ వ్యక్తికి అనుకూలంగా తీర్పు ఇచ్చిందని గుర్తుచేశారు. ఆ తీర్పు వచ్చిన వెంటనే చట్టబద్ధమైన నిబంధనలను పాటించకుండా అక్రమార్కులు ఏకపక్షంగా భూపాలపల్లిలోని ఆ 106 ఎకరాల భూమిలోకి ప్రవేశించి, భారీ యంత్రాలతో నిర్మాణ పనులు మొదలుపెట్టారన్నారు. ఈ ఆక్రమణలపై కేసీఆర్ ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఫారెస్ట్, రెవెన్యూ చట్టాల ఉల్లంఘనలతోపాటు క్రిమినల్ ట్రెస్‌పాసింగ్ కేసులు నమోదు చేయించిందని తెలిపారు. మూడు జేసీబీలు, ట్రాక్టర్లు, ట్రైలర్లను సీజ్ చేయడంతోపాటు రఘుపతిరెడ్డి, తిరుపతి నా యక్, ప్రవీణ్‌ను అరెస్టు చేసి జైలుకు పంపామ ని చెప్పారు. ఆ భూములను ప్రైవేట్ వ్యక్తులకే వదిలేసే ఆలోచన ఉంటే, వారిపై క్రిమినల్ కేసులు పెట్టి జైలుకు ఎందుకు పంపుతుందో రేవంత్ సమాధానం చెప్పాలని నిలదీశారు.

ఆ పాపంలో రేవంత్ వాటా

ఐఎంజీ భారత్ భూముల కుంభకోణాన్ని హరీశ్ ప్రస్తావించారు. ఉమ్మడి రాష్ట్రంలో కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాలు, శంషాబాద్ మామిడిపల్లిలోని 450 ఎకరాలు కలిపి మొత్తం 850 ఎకరాల విలువైన భూమిని ఎక రా కేవలం రూ.50 వేల చొప్పున ఐఎంజీ బిల్లీరావుకు కట్టబెట్టింది ఎవరో చెప్పాలని నిలదీశారు. నాటి సీఎం చంద్రబాబు ఆ పాపానికి ఒడిగడితే, అదే టీడీపీ ముఠాలో రేవంత్‌రెడ్డి కూడా క్రియాశీలక భాగస్వామిగా లేరా? అని ప్రశ్నించారు. రాష్ట్రం సిద్ధించి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ 850 ఎకరాల్లో ఒక గుంట కూడా అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించామని చెప్పారు. ప్రముఖ న్యాయవాదులతో తొమ్మిదేండ్లపాటు హైకోర్టులో న్యాయపోరాటం జరిపి కేసును తుది దశకు చేర్చింది ము మ్మాటికీ కేసీఆర్ ప్రభుత్వమేనని వివరించారు. రేవంత్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన మూడు నెలలకే, అంటే 2024 మార్చి 7న ఐఎంజీ కేసులో హైకోర్టు తుది తీర్పు వెలువడిందని పేర్కొన్నారు. అప్పటికి రాష్ట్రంలో న్యాయశాఖ మంత్రి ఎవరో కూడా తెలియని అయోమయ పరిస్థితులున్నాయన్నారు.

కంచ గచ్చిబౌలిలో పర్యావరణ విధ్వంసం

కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల సెంట్ర ల్ యూనివర్సిటీ భూమిని కేసీఆర్ ప్రభుత్వం కాపాడి పచ్చటి చెట్లతో అభివృద్ధి చేస్తే, రేవంత్ రెడ్డి రాగానే బుల్డోజర్లను పంపి చెట్లు నరికిం చి, అకడున్న మూగజీవాలను చెల్లాచెదురు చేశారని హరీశ్ మండిపడ్డారు. ఈ అనాలోచిత చర్యలపై సుప్రీంకోర్టు, పర్యావరణ కమిటీ రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేశాయని గుర్తుచేశారు. ఆ భూములను నేరుగా విక్రయించడం సాధ్యం కాక రేవంత్ ప్రభుత్వం తీవ్ర కుట్రలకు తెరలేపిందని ఆరోపించారు. యూనివర్సిటీ విద్యార్థులు, అధికారులకు సమాచారం లేకుండా, దొడ్డిదారిన భూమిని బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ)లో కుదువపెట్టి భారీ వడ్డీకి రూ.10 వేల కోట్ల అప్పు తీసుకువచ్చారని మండిపడ్డారు. ఇందుకు ముం బైకి చెందిన ఓ ప్రైవేట్ ఫైనాన్షియల్ బ్రోకర్‌కు ఏకంగా రూ.400 కోట్ల లంచాన్ని కమిషన్ రూపంలో ముట్టజెప్పారని ఆరోపించారు. రూ.వేల కోట్ల విలువైన వర్సిటీ భూ ములను కాపాడింది తామైతే, బ్రోకర్లకు రూ.వందల కోట్ల లంచాలిచ్చి ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి, ఆ డబ్బుతో రేవంత్ సర్కార్ షోకులు చేస్తున్నదని ధ్వజమెత్తారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించండి

ప్రభుత్వ పరిధిలోని హౌసింగ్ బోర్డు, హెచ్ఎండీఏ, టీజీఐఐసీలతోపాటు ఎకడ ప్రభు త్వ భూమి కనిపిస్తే అకడ అమ్ముకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ ఏకైక ఎజెండాగా మారిందని హరీశ్ విమర్శించారు. మీడియా హెడ్‌లైన్లు, బ్రేకింగ్ న్యూస్‌ల కోసం రేవంత్‌రెడ్డి అడ్డగోలుగా అబద్ధాలు చెప్తే అవి నిజాలు కావని, తాము ఆధారాలతో సహా బయటపెట్టిన ఈ అక్రమాలపై దమ్ముంటే వెంటనే సిట్టింగ్ జడ్జితో న్యాయవిచారణ జరిపించాలని సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు.

సాహెబ్‌నగర్ అటవీ భూములపై నిరంతర న్యాయపోరాటం

హయత్‌నగర్ మండలం సాహెబ్ నగర్ పరిధిలోని విలువైన అటవీ భూముల పరిరక్షణలోనూ బీఆర్ఎస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించిందని హరీశ్ స్పష్టంచేశారు. గతంలో హైకోర్టులో ప్రభుత్వానికి ప్రతికూలంగా తీర్పు వచ్చినప్పుడు, ఎకడా రాజీ పడకుండా తక్షణమే సుప్రీంకోర్టుకు వెళ్లి అప్పీల్ దాఖలు చేశామని వివరించారు. ప్రభుత్వానికి దురుద్దేశం ఉంటే హైకోర్టు తీర్పు రాగానే మిన్నకుండిపోయేదని, కానీ భూమిని కాపాడాలనే నిబద్ధతతోనే దేశంలోనే అత్యున్నత న్యాయవాదులైన సీఎస్ వైద్యనాథన్ వంటి వారిని నియమించి సుప్రీంలో పోరాటం కొనసాగించామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలోనే సాహెబ్‌నగర్ కేసులో సుప్రీంకోర్టు దాకా పోరాటం జరిగితే, కాంగ్రెస్ వచ్చిన కొద్ది నెలలకే వచ్చిన తీర్పును తన ఖాతాలో వేసుకుంటూ రేవంత్ బిల్డప్ ఇస్తున్నారని విమర్శించారు. పూటకోమాటతో రేవంత్‌రెడ్డి అపరిచితుడులా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు.

ముంచుకొస్తున్న మరో తుఫాను ముప్పు

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం

నేడు తుఫాన్‌గా మార్పు.. ‘మురసు’గా నామకరణం

ఎల్లుండికి మచిలీపట్నం వద్ద తీరం దాటే అవకాశం

రేపు, ఎల్లుండి మధ్యకోస్తాలో కుంభవృష్టి!

ఓడరేవుల్లో ఒకటో నంబరు సూచిక జారీ

4 వరకు మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరిక

విశాఖపట్నం, అమరావతి, అక్టోబరు 31 : అర్నబ్ అతి తీవ్ర తుఫాన్ సృష్టించిన విధ్వంసం నుంచి రాష్ట్రం ఇంకా కోలుకోక ముందే మరో తుఫాన్ కోస్తా దిశగా రానుంది. అర్నబ్ తుఫాన్ ఉభయ గోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాలపై విరుచుకుపడగా, రానున్న తుఫాన్ మధ్య కోస్తా జిల్లాలపై తీవ్ర ప్రభావం చూపనున్నది. బంగాళాఖాతంలో ఉపరితల ఉష్ణోగ్రతలు 29 నుంచి 30 డిగ్రీల మధ్య నమోదవడం తుఫాన్‌లకు అనుకూలంగా మారిందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. దక్షిణ అండమాన్, నికోబార్ దీవుల్లో ఏర్పడిన అల్పపీడనం పశ్చిమ వాయవ్యంగా పయనించి శుక్రవారం రాత్రికి తీవ్ర అల్పపీడనంగా, శనివారం ఉదయానికి వాయుగుండంగా బలపడింది. అనంతరం ఇది పశ్చిమ వాయవ్యంగా పయనించి ఆగ్నేయ బంగాళాఖాతంలోకి ప్రవేశించింది. శనివారం సాయంత్రానికి ఇది విశాఖపట్నానికి 980, మచిలీపట్నానికి ఆగ్నేయంగా 1030 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఇది పశ్చిమ వాయవ్యంగా పయనిస్తూ శనివారం రాత్రికి తీవ్ర వాయుగుండంగా, ఆదివారం మధ్యాహ్నానికి తుఫాన్‌గా బలపడనున్నది. దీనికి భారతదేశం సూచించిన ‘మురసు’ అని పేరు పెట్టనున్నారు. తుఫాన్ సోమవారం సాయంత్రానికి మధ్య కోస్తాకు అతి చేరువగా వచ్చి అదేరోజు రాత్రి లేదా మంగళవారం ఉదయం నరసాపురం, ఒంగోలు మధ్య మచిలీపట్నానికి దక్షిణంగా తీరం దాటుతుందని ఇస్రో వాతావరణ నిపుణుడు అంచనా వేశారు. తీరం దగ్గరకు వచ్చే సమయంలో కొన్ని మార్పులు ఉండే అవకాశం ఉందన్నారు. వాయుగుండం ప్రభావంతో సముద్రం అల్లకల్లోలంగా ఉంది. కోస్తాలో మత్స్యకారులు ఆదివారం నుంచి నవంబరు 4వ తేదీ వరకు చేపల వేటకు వెళ్లరాదని వాతావరణ శాఖ హెచ్చరించింది. తీరం వెంబడి ఆదివారం గాలులు మొదలవుతాయని, సోమవారం నుంచి మరింత పెరుగుతాయని తెలిపింది. కాకినాడ నుంచి ఒంగోలు వరకు గంటకు 70 నుంచి 80 కి.మీ. అప్పుడప్పుడు 100 కి.మీ. వేగంతో గాలులు వీస్తాయని, తుఫాన్ తీరం దాటే సమయంలో గంటకు 100 నుంచి 110, అప్పుడప్పుడు 120 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొంది. ఆదివారం కోస్తా, రాయలసీమల్లో అక్కడక్కడ వర్షాలు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో అక్కడక్కడ భారీవర్షాలు కురుస్తాయని తెలిపింది. సోమ, మంగళవారాల్లో కోస్తా, రాయలసీమల్లో అనేకచోట్ల వర్షాలు కురుస్తాయని పేర్కొంది. సోమవారం కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో కుంభవృష్టి, ప్రకాశం, నెల్లూరు, పల్నాడు, తిరుపతి, ఏలూరు, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్ జిల్లాల్లో అతి భారీ, కోనసీమ, కడప, చిత్తూరు, నంద్యాల జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. మంగళవారం కాకినాడ, కోనసీమ, ఏలూరు, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, కృష్ణా, పల్నాడు, గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో అతిభారీ, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, నెల్లూరు, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో భారీవర్షాలు కురుస్తాయి. కోస్తాలో ప్రధాన ఓడరేవుల్లో ఒకటవ నంబరు భద్రతా సూచిక ఎగురవేశారు. కాగా, తుఫాన్ ప్రభావంతో రానున్న మూడు రోజులు మధ్య ఆంధ్రా, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు, కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించింది.

మియాపూర్ భూముల కబ్జాకు కేసీఆర్ కుట్ర

కాంగ్రెస్ నేతలు విజయరమణారావు, ఆది శ్రీనివాస్, అద్దంకి

ప్రజా దీవెన, హైదరాబాద్ : మియాపూర్‌లోని అత్యంత ఖరీదైన 550 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాదారులకు దక్కేలా గత బీఆర్ఎస్ ప్రభుత్వం కుట్ర చేసిందని ప్రభుత్వ విప్ విజయరమణారావు, ఆది శ్రీనివాస్, అద్దంకి దయాకర్ విమర్శించారు. శనివారం వీరు గాంధీభవన్‌లో మాట్లాడుతూ.. ఈ భూముల కేసులో కాంగ్రెస్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో చరిత్రాత్మక విజయం లభించిందని తెలిపారు. సర్వే నంబర్లు 100, 101లోని ఈ భూములు ప్రభుత్వానికే చెందుతాయని రాష్ట్ర ప్రభుత్వం బలమైన వాదన వినిపించటం వల్లే సుప్రీంకోర్టులో ఈ విజయం దక్కిందని చెప్పారు. హైడ్రా ఇప్పటివరకు రూ. 1.5లక్షల కోట్ల విలువైన భూములను కాపాడిందని, హైడ్రా పునరుద్ధరించిన చెరువులు ఇప్పుడు నీళ్లతో కళకళలాడుతున్నాయని తెలిపారు. కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని విలువైన భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నించారని మండిపడ్డారు. మియాపూర్ భూముల విషయంలో దామోదర్‌రావుకు ముందుగానే విలాసవంతమైన కార్లను లంచంగా ఇచ్చారనే ఆరోపణలున్నాయన్నారు. ఇలాంటి వాళ్లు సిగ్గు లేకుండా మియాపూర్ భూములను తామే కాపాడామని గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

క్రాప్ హాలిడే ప్రకటించలేదు

ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని రైతులు నమ్మొద్దు:తుమ్మల

ప్రజా దీవెన, హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం క్రాప్ హాలిడే ప్రకటించలేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వం క్రాప్ హాలిడేను ప్రకటించిందంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారం అవాస్తవమని తెలిపారు. రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను ప్రతిపక్షాలు మానుకోవాలని హితవు పలికారు. రైతులకు ధైర్యం చెప్పాల్సిన సమయంలో తప్పుడు ప్రచారం చేస్తూ మరింత ఆందోళనకు గురిచేయడం సరికాదని, నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఎల్‌నినో ఒక్క తెలంగాణకే వచ్చింది కాదని, అది ప్రపంచ విపత్తు అని అన్నారు. రైతులు వారి ప్రాంత పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలన్నదే ప్రభుత్వ సూచన అని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం, నీటి లభ్యతలో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున రైతుల ఆర్థికంగా నష్టపోకుండా ఆరుతడి, సమీకృత పంటల సాగును 6 నెలల నుంచి ప్రోత్సహిస్తున్నట్టు చెప్పారు. కరువు మండలాల్లో పంటనష్టంపై అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే మొదలుపెట్టారని వెల్లడించారు.

బార్ల మీద స్పెషల్ ప్రివిలేజ్ ఫీజుపై మధ్యంతర స్టే

జీవో 205 అమలు 4 వారాలపాటు నిలిపివేసిన హైకోర్టు

ప్రజా దీవెన, హైదరాబాద్ : రాష్ట్రంలోని బార్ అండ్ రెస్టారెంట్‌ల నుంచి స్పెషల్ ప్రివిలేజ్ ఫీ వసూలు చేసే ఉద్దేశంతో అక్టోబర్ 19న ఎక్సైజ్‌శాఖ జారీచేసిన జీవో 205పై హైకోర్టు తాత్కాలికంగా స్టే విధించింది. ఆ జీవో అమలును నాలుగువారాలపాటు నిలిపేస్తున్నట్లు పేర్కొంది. స్పెషల్ ప్రివిలేజ్ ఫీ వసూలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ పలు బార్ల యజమానులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ ఎన్.రాజేశ్వర్‌రావు ధర్మాసనం విచారణ చేపట్టింది. ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం.. స్పెషల్ ప్రివిలేజ్ ఫీ జీవో అమలును నాలుగు వారాలపాటు నిలిపేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. దీనిపై వివరణ ఇవ్వాలని ఎక్సైజ్‌శాఖకు నోటీసులు జారీచేస్తూ తదుపరి విచారణను నాలుగువారాలకు వాయిదా వేసింది.

20 ఫెర్టిలిటీ, ఐవీఎఫ్ కేంద్రాలతో లింకులు

యూపీ, బిహార్ తదితర రాష్ట్రాల నుంచి మహిళల అక్రమ రవాణా

ఒక్కసారి అండాలు తీసుకుంటామని చెప్పి రూ.30 వేలకు బేరం

ఆరోగ్య పరీక్షలంటూ నెలలోనే పది సార్లు సేకరణ.. 30 లక్షలకు విక్రయం

ప్రజా దీవెన, హైదరాబాద్ : పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, బిహార్ రాష్ట్రాల నుంచి నిరుపేద మహిళలను అక్రమంగా తీసుకొచ్చి.. వారి నుంచి అండాలను సేకరించి ఫెర్టిలిటీ, ఐవీఎఫ్ కేంద్రాలకు విక్రయిస్తున్న అంతర్రాష్ట్ర ముఠా ఆట కట్టించారు మల్కాజిగిరి పోలీసులు. మొత్తం 8 మందిని అరెస్టు చేశారు. ముఠా బారి నుంచి 48మంది మహిళలను రక్షించారు. నిందితుల నుంచి హార్మోన్ ఇంజక్షన్లు, సిరంజిలు, మాత్రలు, బయోమెడికల్ వ్యర్థాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై మానవ అక్రమ రవాణాతోపాటు అసిస్టెడ్ రీప్రొడక్టివ్ టెక్నాలజీ (ఏఆర్‌టీ) యాక్టు-2021 కింద కేసులు నమోదు చేశారు. బేగంపేట ప్రకాశ్‌నగర్, సరూర్‌నగర్, గోపాలపురం, ఎర్రగడ్డ ప్రాంతాల్లోని పలు హాస్టళ్లలో జరుగుతున్న ఈ అక్రమ దందా వివరాలను మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి బేగంపేటలోని సీపీ క్యాంపు కార్యాలయంలో శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి వెల్లడించారు.

రూ.30 వేలు ఇచ్చి రూ.30 లక్షలు పిండుకుంటున్నారు

మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన అమిత్ శర్మ, పశ్చిమ బెంగాల్‌కు చెందిన నికత్ పర్వీన్, సికింద్రాబాద్ రెజిమెంటల్ బజార్‌కు చెందిన రేష్మా ఖాతూన్, జెఫ్రీ ప్రదీప్, ఎస్‌కే పర్వీన్, విజయ్ భాగ్యారావు, పంకజ్ సోనీ ముఠాగా ఏర్పడ్డారు. తొలుత, పశ్చిమ బెంగాల్, యూపీ, మహారాష్ట్ర, బిహార్ రాష్ట్రాల నుంచి పేద మహిళలను గుర్తిస్తారు. ఓసారి అండాలు తీసుకుని మిమ్మల్ని మళ్లీ జాగ్రత్తగా తీసుకొస్తామని నమ్మబలుకుతారు. అందుకు ఒక్కో మహిళకు రూ.20 వేల నుంచి 30 వేల వరకు చెల్లిస్తామని చెబుతారు. అడ్వాన్స్‌గా రూ.10 వేలు ఇస్తారు. రవాణా ఖర్చులు, వసతి, భోజనం, ఇతర వసతులు కల్పిస్తామని హైదరాబాద్‌కు తీసుకొస్తున్నారు. ఒక్కసారి మాత్రమే అండాలు తీసుకుంటామని చెప్పున్న ముఠా సభ్యులు.. ఆరోగ్య పరీక్షలంటూ నమ్మించి హార్మోన్ ఇంజక్షన్లు ఇస్తున్నారు. 15 రోజుల్లో ఒక్కసారి మాత్రమే అండాలు సేకరించాల్సిన నిందితులు నెలలో పదిసార్లు సేకరిస్తున్నారు. సేకరించిన అండాలను ఒక్కోసారి రూ.3 లక్షల చొప్పున విక్రయిస్తున్నారు. మొత్తం పదిసార్లు సేకరించి.. రూ.30 లక్షలకు ఐవీఎఫ్, ఫెర్టిలిటీ కేంద్రాలకు అమ్ముకుంటున్నారు. ఒక్కో మహిళకు రూ.30 వేలు మాత్రమే ఇచ్చి.. వారి నుంచి వచ్చిన అండాలతో రూ.30 లక్షలు పిండుకుంటున్నారు.

నగరంలో 20 ఫెర్టిలిటీ, ఐవీఎఫ్ కేంద్రాలతో లింకులు

అండాలు సేకరిస్తున్న ముఠాకు నగరంలోని 12 ఫెర్టిలిటీ సెంటర్లు, 8 వరకు ఐవీఎఫ్ కేంద్రాలతో లింకులున్నట్లు గుర్తించామని సీపీ తెలిపారు. వారిలో ఎంతమంది ఈ ముఠా నుంచి అండాలు కొనుగోలు చేశారనేది ఇంకా తేలాల్సి ఉందని, అందుకే ఆయా కేంద్రాల పేర్లు వెల్లడించడం లేదని తెలిపారు. త్వరలోనే ఆయా కేంద్రాలపై ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి దాడులు చేస్తామని, అన్ని ఆధారాలు సేకరించి అరెస్టు చేస్తామని తెలిపారు.

బిచ్చగాళ్ల వీర్యం సేకరించిన పంకజ్ సోనీ ముఠాతో లింకులు

గతంలో బిర్యానీ, డబ్బు ఆశ చూపించి రోడ్డుపక్కన బిచ్చగాళ్లు, జులాయిల నుంచి వీర్యాన్ని సేకరించిన పంకజ్ సోనీతో ఈ ముఠాకు లింకులున్నట్లు పోలీసులు తేల్చారు. అరెస్టైన వారిలో పంకజ్ సోనీ కూడా ఉన్నాడు. విచారణ కొనసాగుతోందని, మరిన్ని అరెస్టులు ఉండే అవకాశం ఉంటుందని సీపీ తెలిపారు. అంతేనా, మహిళలను అక్రమ రవాణా చేసి వసతి గృహాల్లో పెట్టిన తర్వాత ఈ ముఠా సభ్యులు నకిలీ ఆధార్‌లు సృష్టిస్తున్నారు. వారికి ముందే పెళ్లై పిల్లలున్నట్లు, భర్త అంగీకారంతోనే అండాలు ఇవ్వడానికి ఒప్పుకున్నట్లు పత్రాలు సృష్టించి పెట్టుకున్నట్లు పోలీసుల విచారణలో తేలింది.

సరగసిపై ఆరా

పోలీసులు రక్షించిన 48 మహిళల్లో కొంతమంది గర్భవతులుగా ఉన్నట్లు విచారణలో తేలినట్లు సమాచారం. వారిని సరగసీకి ఏమైనా ఒప్పించారా..? లేక సాధారణంగానే గర్భం దాల్చారా..? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. వారి మెడికల్ సర్టిఫికెట్స్ చూసిన తర్వాత, డీఎంహెచ్‌వో స్థాయి అధికారులతో కలిసి విచారణ చేసిన తర్వాత ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు.

తొందరగా తొలగించండి

విపక్షాల వినూత్న నిరసన.. ఇండీ కూటమి మాక్ పార్లమెంట్

జ్ఞానేశ్‌ను వెంటనే తొలగించాలని తీర్మానం.. 6 అభియోగాలు

ఓటర్ల జాబితాలపై కేంద్రీకృత నియంత్రణ.. 'సర్'లో అక్రమాలు

గత ఎన్నికలు చట్టవిరుద్ధం.. వాళ్లు అక్రమంగా ఎన్నికయ్యారు

మోదీని మేం చూసుకుంటాం.. అధికారులు పావుగా మారొద్దు

గెలిచినవాళ్లకు ఓడిన వారికి ఓట్ల శాతంలో తేడా 3 శాతమే..

ఆదివారం ఢిల్లీ వీధులను హోరెత్తిస్తాం: రాహుల్ గాంధీ

రాహుల్‌ను 'మాక్ ప్రధాని' చేసుకోండి.. బీజేపీ ఎద్దేవా

సీఈసీపై ఆరు ప్రధాన అభియోగాలు..



న్యూఢిల్లీ : కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) పక్షపాత వైఖరితో వ్యవహరిస్తోందంటూ ప్రతిపక్ష 'ఇండి' కూటమి వినూత్న నిరసనకు దిగింది. శనివారం ఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే అధికారిక నివాసంలో లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ అధ్యక్షతన 'మాక్ పార్లమెంట్' నిర్వహించింది. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ 'బహిరంగ ప్రజా అభిశంసన'(ఇంపీచ్‌మెంట్) తీర్మానం ప్రవేశపెట్టింది. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) ప్రక్రియలో తీవ్ర అవకతవకలు జరిగాయని ఆరోపించింది. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా ఆదేశాలకు అనుగుణంగా జ్ఞానేశ్‌కుమార్ ఎన్నికల కమిషన్‌ను నడుపుతున్నారని ఖర్గే విమర్శించారు. దేశంలో సామాన్యుడి ఓటు హక్కు ప్రమాదంలో పడిందని ఆరోపించారు. ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించిన 2023 చట్టాన్ని రద్దు చేయాలని, 'సర్' ప్రక్రియను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతోపాటు సాధారణ పౌరులు కూడా పాల్గొన్నారు. దేశంలోని 60 శాతం ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీలు ఈ మాక్ పార్లమెంటుకు హాజరైనట్లు కాంగ్రెస్ వెల్లడించింది. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతోపాటు సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. మాక్ పార్లమెంటులో జ్ఞానేశ్‌పై ఆరోపణలను ఖర్గే చదివి వినిపించారు.

'ఇండి' కూటమి అభియోగాలు

1) లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను తారుమారు చేసేందుకు(దొంగిలించేందుకు) బీజేపీ పన్నిన దుర్మార్గపు నేరపూరిత కుట్రలో జ్ఞానేశ్‌కుమార్ భాగస్వామిగా మారారు. ఓటర్ల జాబితాలను యాక్సెస్ చేసేందుకు, నచ్చినట్లుగా ఓటర్లను తొలగించడానికి, కొత్తగా చేర్చడానికి బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తూ చట్టాన్ని ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించారు. ఎన్నికల వ్యవస్థపై కుట్రతో జరిగిన దాడికి ఆయనే బాధ్యుడు. ఇది పక్కా నేరపూరిత చర్య.2) ఓటర్ల జాబితాల సవరణ పేరుతో చేపట్టిన 'సర్' ప్రక్రియను దుర్మార్గంగా, అసంపూర్తిగా నిర్వహించినందుకు సీఈసీ జ్ఞానేశ్ కుమారే ప్రత్యక్ష బాధ్యుడు. పక్షపాతంతో, సహజ న్యాయసూత్రాలను కాలరాస్తూ ఏకంగా 13.2 కోట్ల మంది ఓటర్ల పేర్లను ఉద్దేశపూర్వకంగా తొలగించారు. తద్వారా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక ఓటు హక్కును వారికి దూరం చేశారు.

3) పార్లమెంటుకు తెలియకుండా, ఎలాంటి అనుమతి లేకుండా 1960 నాటి ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ నిబంధనల్లోని ఫారం-6ను సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ అక్రమంగా సవరించారు. కొత్తగా ఓటు హక్కు పొందే ఓటర్లు (యువత) నమోదు కాకుండా అడ్డుకునేందుకు కుట్రపన్నారు. పౌరులుగా వారి ప్రాథమిక హక్కులను అణచివేశారు. ఈ మూడూ దేశానికి, రాజ్యాంగానికి వ్యతిరేకంగా చేసిన ద్రోహాలే.

4) ఈఆర్వోనెట్/ఈసీఐనెట్ సాఫ్ట్‌వేర్‌ను దుర్వినియోగం చేస్తూ.. ఓటర్ల జాబితాలపై జ్ఞానేశ్ అక్రమంగా కేంద్రీకృత నియంత్రణ సాధించారు. స్థానిక ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు(ఈఆర్ఓలు) అర్హులైన ఓటర్లను చేర్చకుండా నిరోధించడం, ఉన్న ఓటర్లను తొలగించడమే దీని వెనుక ఉన్న అసలు కుట్ర.

5) ఎన్నికల సంఘంలోని ఇద్దరు తోటి కమిషనర్లను నిర్ణయాత్మక ప్రక్రియ నుంచి ఉద్దేశపూర్వకంగా పక్కనబెట్టి సీఈసీ జ్ఞానేశ్ కుమార్ చట్టాన్ని ఉల్లంఘించారు. మిగతా ఏడుగురు అధికారులతో కలిసి ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నారు. దీనిపై ఎన్నికల కమిషనర్లు 14 అభ్యంతరాలను నమోదు చేశారు.

6) స్వతంత్రంగా వ్యవహరిస్తూ, స్వేచ్ఛాయుతంగా ఎన్నికలను నిర్వహించాల్సిన రాజ్యాంగ బాధ్యతను సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ విస్మరించారు. వినతిపత్రాలు ఇచ్చేందుకు వచ్చిన ప్రతిపక్ష నాయకుల ముందే ఈసీఐ తలుపులు మూసేశారు. కేంద్రంలో ఉన్న బీజేపీకి ఊడిగం చేసినందుకు ప్రతిఫలంగా జ్ఞానేశ్ కుటుంబసభ్యులకు పదవులు, ఆర్థిక లబ్ధి చేకూరేలా నజరానాలు ఇచ్చారు. మోదీ, అమిత్ షాల ఆదేశాలకు లొంగిపోయి రాజ్యాంగ వ్యవస్థల విశ్వసనీయతను జ్ఞానేశ్ దెబ్బతీశారు.

రాహుల్‌ను 'మాక్ ప్రధాని' చేసుకోండి: బీజేపీ

ఇండి కూటమి మాక్ పార్లమెంటును బీజేపీ ఎగతాళి చేసింది. ఎన్నికల్లో బీజేపీని ఓడించలేకపోతున్న కాంగ్రెస్ నిరసనల ద్వారా ప్రభుత్వాన్ని కూల్చాలని చూస్తోందని బీజేపీ అధికార ప్రతినిధి సంబిత్‌పాత్రా విమర్శించారు. "రాహుల్ గాంధీని మాక్ ప్రధానిని చేసుకుని, ఆయనకు కుర్తా-పైజామా వేసి.. రోజూ ప్రధాని, ప్రధాని అంటూ భజనలు చేసుకోండి" అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, రాహుల్ గాంధీ లక్ష్యం కేవలం ప్రభుత్వాన్ని కూల్చడమేనని ఆరోపించారు.

మరో దారి లేకనే 'ప్రజా అభిశంసన': రాహుల్ గాంధీ

సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ ఇక ఆ పదవిలో కొనసాగలేరని.. ఆయన్ను తప్పించేందుకు తమ వద్ద తగినంత సమాచారం, ఆధారాలు ఉన్నాయని రాహుల్ గాంధీ చెప్పారు. మాక్ పార్లమెంటులో ఆయన మాట్లాడారు. "ప్రతిపక్షాలన్నీ కలిసి ఖర్గే నివాసంలోని ఒక తోటలో కూర్చొని సీఈసీ అభిశంసనపై చర్చించాల్సి వస్తోందంటే దేశంలో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రతిపక్షాల వద్ద వేరే మార్గం లేకనే ఈ ప్రజా అభిశంసన కార్యక్రమాన్ని ఒక రాజ్యాంగబద్ధ, రాజకీయ ఆయుధంగా మలచుకున్నాం" అని స్పష్టం చేశారు. సీఈసీకి రాజ్యాంగ రక్షణ ఉన్నంత మాత్రాన జవాబుదారీతనం నుంచి తప్పించుకోలేరని పేర్కొన్నారు. "మోదీ, అమిత్ షా, జ్ఞానేశ్ కలిసి ఈ ఆటను చివరికి ఎన్నికల రిగ్గింగ్ స్థాయికి తీసుకువెళ్లారు. మోదీ, షా అగ్రస్థానంలో ఉండవచ్చు... వారి సంగతి మేం చూసుకుంటాం. కానీ మీరు మాత్రం వారి చేతుల్లో పావులుగా మారుతున్నారు. దేశ యువత మిమ్మల్ని ఎంతమాత్రం క్షమించదు" అని అధికారులకు రాహుల్ స్పష్టం చేశారు. దేశంలోని మొత్తం ఓటర్లలో దాదాపు 15 శాతానికి సమానమైన 13.3 కోట్ల మంది పేర్లను తొలగించారని పేర్కొన్నారు. ఈ స్థాయిలో ఓటర్లను తొలగించడం ఎన్నికల చెల్లుబాటునే ప్రశ్నార్థకం చేస్తోందన్నారు. గెలిచిన అభ్యర్థులకు, ప్రతిపక్ష అభ్యర్థులకు మధ్య ఓట్ల వ్యత్యాసం సగటున 3 శాతమే ఉందని చెప్పారు.

నేడే ఓటు చోరీపై చలో ఢిల్లీ

ఢిల్లీలో 10 లక్షల మందితో మెగా ర్యాలీకి సిద్ధమైన విపక్షాలు

ఉదయం 10 నుంచి సాయంత్రం 5 దాకా ర్యాలీకి అనుమతి.. కాక్రోచ్ పార్టీ, వామపక్షాల మద్దతు

అడుగడుగునా పహారా, సీసీ టీవీలతో నిఘా.. ర్యాలీకి రాష్ట్రం నుంచి 4500, ఏపీ నుంచి వెయ్యి మంది



న్యూఢిల్లీ : ఓట్ చోరీ అంశంపై ఛలో ఢిల్లీ పేరిట కాంగ్రెస్ నిర్వహిస్తున్న మెగా ర్యాలీతో ఆదివారం దేశ రాజధాని స్తంభించనుంది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచీ పార్టీ కార్యకర్తలను, నేతలను రప్పించడంతో వివిధ రాష్ట్రాల భవన్లు, హోటళ్లు, అతిథి గృహాలు కిక్కిరిసిపోయాయి. ఢిల్లీ వీధుల్లో ఎక్కడ చూసినా కాంగ్రెస్ పోస్టర్లు, కార్యకర్తల హడావుడి కనిపిస్తోంది. మెగా ర్యాలీకి ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు ఢిల్లీ పోలీసులు అనుమతి ఇచ్చారు. కాక్రోచ్ జనతా పార్టీ, వామపక్ష పార్టీలు కూడా ర్యాలీకి మద్దతు ఇవ్వడంతో భారీ ఎత్తున జనం ధర్నాలో పాల్గొనే అవకాశాలు కనిపిస్తున్నాయి. కన్నాట్ ప్లేస్ కూడలిలోని మింటో రోడ్ నుంచి రాంలీలా మైదాన్ వరకు మధ్యాహ్నం 12 గంటలకు ఇండి కూటమి నిర్వహించనున్న ఊరేగింపులోను, ఆ తర్వాత మైదాన్ లోనూ కనీవినీ ఎరుగని రీతిలో జనం పాల్గొనేందుకు కూటమి పార్టీలు సన్నాహాలు చేశాయి. ర్యాలీని నియంత్రించేందుకు పెద్ద ఎత్తున పోలీసులు, పారా మిలటరీ దళాలను దించారు. అడుగడుగునా సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. దేశంలో కాంగ్రెస్ జవజీవాలు కోల్పోలేదని నిరూపించేందుకు ఆ పార్టీ పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించనుంది. లక్షలాదిమందితో ఢిల్లీని ముంచెత్తనుంది. రెండు రోజుల నుంచే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, సీఎల్పీ నేతలు, పీసీసీ అధ్యక్షులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ ప్రతినిధులతోపాటు గ్రామాల స్థాయి నుంచీ పార్టీ నేతలు ఢిల్లీకి చేరుకున్నారు. రైల్వే సహకరించకపోయినా ప్రతి రాష్ట్రం నుంచీ బస్సులను ఏర్పాట్లు చేశారు.లఒక్క తెలంగాణ నుంచే 80 బస్సులు ఏర్పాటు చేశారని, అక్కడి నుంచి వివిధ మార్గాల్లో 4,500 మంది చేరుకుంటున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఏపీ నుంచి వెయ్యి మంది వచ్చేందుకు ఏర్పాట్లు చేశారు. ఉదయం 9 గంటలకే తెలంగాణ భవన్ నుంచి సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో బస్సుల్లో మింటో రోడ్‌కు వెళ్లాలని నిర్ణయించారు. ఇక, ఢిల్లీ నుంచే లక్షమంది వస్తారని ఢిల్లీలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరా రెడ్డి, గిడుగు రుద్రరాజు తెలిపారు. ఈ నేపథ్యంలోనే, ఆదివారంనాటి ర్యాలీ బల ప్రదర్శనగా మారింది. ర్యాలీ తర్వాత ఎన్నికలు జరిగే ఐదు రాష్ట్రాల్లో ఉధృత ప్రచారం ఉంటుందని, పాదయాత్రలు, ఊరేగింపులు జరుగుతాయని కాంగ్రెస్ నేతలు చెప్పారు.

రాహుల్ గాంధీ చుట్టూ 2 వేల మంది

మింటో రోడ్ నుంచి ఊరేగింపుగా వెళ్లే రాహుల్ గాంధీ చుట్టూ 2 వేలమంది పార్టీ కార్యకర్తలు నలుపు రంగు ప్రత్యేక డ్రెస్ ధరించి భద్రతగా ఉండనున్నారు. ఎంపీలు కానిస్టిట్యూషన్ క్లబ్ నుంచి; ముఖ్యమంత్రులు, సీడబ్ల్యూసీ సభ్యులు, పార్టీ అధ్యక్షుడు ఖర్గే ఇంటి నుంచి, ఇతర వీఐపీలు ఆయా రాష్ట్రాల భవన్‌ల నుంచి బయలుదేరేందుకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. హరియాణా, పంజాబ్, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్, బిహార్, ఉత్తరాఖండ్ వంటి సమీప రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున జనం వస్తారని, పది లక్షల మంది రాజధానిని ముంచెత్తడమే లక్ష్యంగా పకడ్బందీగా ఏర్పాట్లు చేశారని కాంగ్రెస్ ప్రతినిధి పవన్ ఖేడా చెప్పారు.

ప్రజలకు రాహుల్ పిలుపు

సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఢిల్లీలోని కన్నాట్‌ప్లేస్ నుంచి రామ్‌లీలా మైదానం వరకు పాదయాత్ర నిర్వహించనున్నట్టు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పునరుద్ఘాటించారు. మధ్యాహ్నం 12గంటలకు కన్నాట్ ప్లేస్ సమీప మింటో రోడ్ జంక్షన్ వద్ద ర్యాలీ ప్రారంభమవుతుందని శనివారం 'ఎక్స్'లో రాహుల్ తెలిపారు. ఈ ర్యాలీకి ప్రజలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో తాము కూడా పాల్గొంటున్నామని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ తెలిపారు. మరోవైపు, ఈ ర్యాలీకి అనుమతి లేదని ఢిల్లీ పోలీసులు శనివారం స్పష్టం చేశారు. ఆదివారం నిర్వహించనున్న 'చలో ఢిల్లీ' కార్యక్రమానికి అనుమతి లభించినప్పటికీ .. కన్నాట్‌ప్లేస్ నుంచి పాదయాత్ర నిర్వహించేందుకు అనుమతించలేదని పోలీసులు తెలిపారు. మింటో రోడ్ జంక్షన్ వద్ద ర్యాలీని ప్రారంభించనున్నట్టు తమకు సమాచారం ఇవ్వలేదన్నారు. మరోవైపు రామ్‌లీలా మైదానం వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఇదిలా ఉండగా, దీపావళి సీజన్‌లో వ్యాపారాలకు అవరోధాలు కలిగించవద్దంటూ రాహుల్ గాంధీకి అనేక లేఖలు రాసిన వ్యాపారులు.. ఇండీ కూటమిలోని భాగస్వామ్య పార్టీలను ఆశ్రయించారు. ర్యాలీని నవంబరు 11 తర్వాతకు వాయిదా వేసుకునేలా కాంగ్రెస్‌ను ఒప్పించాలని ది చాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ ప్రతిపక్ష పార్టీల నేతలకు లేఖలు రాసింది.

భారీగా తరలిరండి

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

ప్రజా సేవలే శాశ్వత గుర్తింపు

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి.



శాలిగౌరారం : నిస్వార్థంగా ప్రజలకు చేసే సేవలే శాశ్వతంగా గుర్తుండిపోతాయని నల్లగొండ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి అన్నారు. శాలిగౌరారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి బంగారు విజయ్ కుమార్ పదవీ విరమణ వీడ్కోలు సభ శనివారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రమాదేవి మాట్లాడుతూ విజయ్ కుమార్ 36 ఏళ్ల సర్వీసులో ఎలాంటి మచ్చలేకుండా వివిధ ప్రాంతాల్లో నిజాయితీగా పనిచేసి మండల అభివృద్ధికి పాటుపడ్డారని ప్రశంసించారు. అనంతరం విజయ్ కుమార్-లక్ష్మి దంపతులకు రమాదేవి శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేతేపల్లి, కట్టంగూర్ ఎంపీడీఓ సలీం, ఎంపీడీఓ అంజన్ రెడ్డి, శాలిగౌరారం, కట్టంగూర్ ఏపీఓలు జంగమ్మ, కడియం రామ్మోహన్, శాలిగౌరారం ఎంఈఓ మందుల సైదులు, ఇంచార్జ్ ఎంపీవో కురిమిళ్ల జయకర్, సూపరిండెంట్ శ్రీనివాస్, ఈసీ నాగారం నరేష్, పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు చింత నరేందర్, వెంకన్న, శాంతన్ మహారాజ్,సట్టు వెంకన్న, బట్ట సైదులు, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, బంధుమిత్రులు పాల్గొన్నారు.

ఢిల్లీకి తరలిన శాలిగౌరారం కాంగ్రెస్ నాయకులు



శాలిగౌరారం : ఓటు బచావో.. దేశ్ బచావో.. కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమానికి శాలిగౌరారం మండలం నుంచి కాంగ్రెస్ నాయకులు బయలుదేరిన బస్సులో వెళ్లారు. శాలిగౌరారం మండల సర్పంచులు ఫోరమ్ అధ్యక్షులు తోటకూరి పరశురాములు, మండల ఎస్సి సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందనూరి శ్రీను, మాజీ అధ్యక్షులు పెరుమాండ్ల నరేష్,మండల ఎన్ఎస్ యూ ఐ అధ్యక్షులు లోడంగి మహేష్ కాంగ్రెస్ నాయకులు మాదగోని దామోదర్ లు వెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు సంరక్షణలో భాగంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ ఉద్యమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జీగా బోడ సునీల్ మాదిగ



శాలిగౌరారం : నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం అడ్లూర్ గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగను ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జీగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నియమించారు. ఈ సందర్భంగా సునీల్ మాదిగ మాట్లాడుతూ.. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అనేక పోరాటాలు చేసి ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడం జరిగిందన్నారు. సాధించుకున్న ఫలాలను విద్యార్థులు అందుకోవడం కోసం విద్యార్థి ఉద్యమ నిర్మాణంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ను బలోపేతం చేసేందుకు గ్రామ, మండల, జిల్లా, కాలేజీలు, యూనివర్సిటీలలో కొత్త నాయకత్వాన్ని నిర్మించి, రేపటి విద్యార్థుల భవిష్యత్తుకు వర్గీకరణ ఫలాలను విద్య, ఉద్యోగ రంగాల్లో ముందు వరుసలో ఉంచడం కోసం కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో తనను నియమించిన అన్న మందకృష్ణ మాదిగకు ధన్యవాదాలు తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో ఉద్యమాన్ని బలోపేతం చేసి తెలంగాణ రాష్ట్రంలో ముందు వరుసలో ఉంచడానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

నల్లగొండ అభివృద్ధికి భారీ నిధులు

రూ.197.44 కోట్ల ప్రాజెక్టుకు గ్రీన్‌సిగ్నల్
ప్రపంచ బ్యాంకు సహకారంతో పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి
70 శాతం ప్రపంచ బ్యాంకు వాటా, 30 శాతం రాష్ట్ర ప్రభుత్వ నిధులు



ప్రజా దీవెన, నల్లగొండ: నల్లగొండ నగర అభివృద్ధికి భారీ ఆర్థిక బలం చేకూరింది. పట్టణ మౌలిక స దుపాయాల ను మరింత బలో పేతం చేయడంతో పాటు ప్రజల కు మెరుగైన మున్సిపల్ సేవలు అందించాలనే లక్ష్యంతో చేప ట్టనున్న నల్లగొండ అర్బన్ ట్రాన్స్ ఫార్మేషన్ ప్రాజెక్టుకు రూ. 197.44 కోట్ల పరిపాలనా అనుమతి ల భించింది. ప్రపంచ బ్యాంకు సహ కారంతో తెలంగాణ అర్బన్ ట్రా న్స్‌ఫార్మేషన్ అండ్ జాబ్స్ ప్రోగ్రా మ్ (ఖుజ్రో) కింద ఈ ప్రాజెక్టు ను అమలు చేయనున్నారు.ఈ మేరకు మున్సిపల్ పరిపాల న, పట్టణాభివృద్ధి శాఖ పరిధిలోని తెలంగాణ యూసీఎఫ్ స్టేట్ మి షన్ డైరెక్టర్ టి.కె. శ్రీదేవి ఐఏ ఎస్ అక్టోబర్ 28, 2026న ప్రొసీడింగ్స్ నం.1093357/TUTJP/UC F/2026 ద్వారా ఉత్తర్వులు జా రీ చేశారు.

రూ.138.21 కోట్లు ప్రపంచ బ్యాంకు వాటా

మొత్తం రూ. 197.44 కోట్ల ప్రాజె క్టు వ్యయంలో 70 శాతం నిధు లు అంటే రూ. 138.21 కోట్లు ప్ర పంచ బ్యాంకు ద్వారా సమకూర నున్నాయి. మిగిలిన 30 శాతం వాటాగా రూ. 59.23 కోట్లను తె లంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిం చనుంది. ఈ నిధులతో నల్లగొండ పట్టణంలో ఆమోదించిన ప్రాజెక్టు పరిధి మేరకు మౌలిక సదుపా యాల అభివృద్ధి పనులు చేపట్ట నున్నారు.

నిబంధనలకు అనుగుణంగా పనులు

ఆమోదించిన డీపీఆర్‌లు, సాం కే తిక ప్రమాణాలు, పనుల పరిధి, అమలు గడువులకు అనుగుణం గా ప్రాజెక్టును పూర్తి చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. పను లు ప్రారంభించే ముందు సంబం ధిత ఇంజనీరింగ్ విభాగాల నుం చి సాంకేతిక అనుమతులు పొం దాలని, పర్యావరణ, సామాజిక భద్రతా నిబంధనలు పాటిం చా లని ఆదేశించింది.అలాగే పనుల నాణ్యత, ఆర్థిక నిర్వహణ, నిధుల వినియోగం, భౌతిక పురోగతి పై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చే పట్టాలని మున్సిపల్ కమిష నర్, సంబంధిత అమలు సంస్థలకు సూచించింది. అనుమతి పొందిన ప్రాజెక్టు వ్యయానికి మించి ఖ ర్చు చేయరాదని, పనుల పరిధి లో మార్పులు చేయాలంటే ముందస్తు అనుమతి తప్పనిసరి అని ఉత్తర్వుల్లో పేర్కొంది.

నగర రూపురేఖల్లో మార్పులకు అవకాశం

ప్రపంచ బ్యాంకు, రాష్ట్ర ప్రభుత్వ సంయుక్త ఆర్థిక సహకారంతో చే పట్టనున్న ఈ ప్రాజెక్టు నల్లగొండ పట్టణ అభివృద్ధికి కీలకంగా మా రనుంది. ప్రాజెక్టు కింద ఆమోదిం చిన పనులు పూర్తిస్థాయిలో అ మలైతే పట్టణ మౌలిక సదుపా యాలు బలోపేతం కావడంతో పాటు పౌర సేవల మెరుగుదలకు అవకాశం కలగనుంది. మంజూ రైన నిధులను సక్రమంగా విని యోగిస్తూ, నిర్దేశిత గడువులో పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం సంబం ధిత అధికారులను ఆదేశించింది. ఇదిలా ఉండగా ప్రధాన గణాం కాల ప్రకారం మొత్తం ప్రాజెక్టుకు రూ. 197.44 కో శ్రీట్లు కాగా ప్రపంచ బ్యాంకు వాటా 70 శాతంగా రూ. 138.21 కోట్లు, రాష్ట్ర ప్రభు త్వ వాటా 30 శాతంతో రూ. 59 .23 కోట్లుగా స్పష్టీకరించారు.





ఇందిరాగాంధీ నిర్ణయాలు దేశ ఆర్థిక, సామాజిక ప్రగతికి పునాది

పేదల సంక్షేమం కోసం ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టిన ఉక్కుమహిళ : జానకి యెసయ్య



ప్రజా దీవెన, కోదాడ: దేశ స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం దేశం అనేక ఆర్థిక, సామాజిక, రాజకీయ విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఎన్నో సాహసోపేతమైన, చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశారని కోదాడ మున్సిపల్ క్రిస్టియన్ మైనారిటీ మాజీ కోఆప్షన్ సభ్యురాలు జానకి యెసయ్య అన్నారు. దేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని నయా నగర్ బాప్టిస్ట్ చర్చి నందు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ పేదల సంక్షేమం, సామాజిక న్యాయం, దేశ ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా అనేక విప్లవాత్మక సంస్కరణలు చేపట్టారని తెలిపారు. పేదల అభ్యున్నతి కోసం 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని అమలు చేశారని, బ్యాంకుల జాతీయకరణ, రాజభరణాల రద్దు వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు. భూ సంస్కరణల్లో భాగంగా భూ గరిష్ఠ పరిమితి చట్టాన్ని తీసుకువచ్చి భూమిలేని నిరుపేదలకు భూములు పంపిణీ చేశారని గుర్తుచేశారు.గరీబీ హటావో' నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేసిన ఇందిరాగాంధీ.. ప్రతి పేద కుటుంబానికి కూడు, గూడు, గుడ్డ అందించాలనే సంకల్పంతో పనిచేశారని అన్నారు. దేశంలో హరిత విప్లవానికి ప్రోత్సాహం అందించి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేశారని తెలిపారు. 1971లో పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధంలో భారత్‌కు చారిత్రాత్మక విజయాన్ని అందించి బంగ్లాదేశ్ విముక్తికి మార్గం సుగమం చేశారని కొనియాడారు. తన ధైర్యసాహసాలు, దృఢమైన నాయకత్వంతో భారతదేశ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన ఇందిరాగాంధీని దేశ ప్రజలు 'ఉక్కుమహిళ'గా కీర్తించారని అన్నారు. ఇందిరాగాంధీ ఆశయాలు, పేదల సంక్షేమం కోసం ఆమె చేసిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని,

దేశ చరిత్రలో ఆమె పేరు సువర్ణాక్షరాలతో నిలిచిపోతుందని ఆమె తెలిపారు కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు కే రామారావు వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్ అనంతగిరి మండల అధ్యక్షులు రాజేష్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాంపౌండ్ పుల్లయ్య ఎస్సీ సెల్ అధ్యక్షులు కుడుముల రాంబాబు శ్యామల కిరణ్ శర్మయ్య నందిగామ రవి తదితరులు పాల్గొన్నారు.

కన్నీటి కష్టాల్లో కలం యోధుడు!

ఎనిమిదేళ్లుగా కిడ్నీ వ్యాధితో పోరాటం..
గుండెకు శస్త్రచికిత్స పూర్తయినా..
కిడ్నీ మార్పిడి కోసం ఎదురుచూపు

కోదాడ: నిత్యం ప్రజా సమస్యలపై కలం కదిపే ఓ జర్నలిస్ట్ నేడు తన ప్రాణాలను కాపాడుకునేందుకు దాతల సాయం కోసం ఎదురుచూస్తున్నాడు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉండాల్సిన వ్యక్తి.. ఎనిమిదేళ్లుగా కిడ్నీ వ్యాధితో పోరాడుతూ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడు. సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన ఆవుల మల్లికార్జున రావు దీనస్థితి పలువురిని కలచివేస్తోంది.మధ్యతరగతి కుటుంబానికి చెందిన మల్లికార్జునరావు జర్నలిస్టుగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. సుమారు ఎనిమిదేళ్ల క్రితం కిడ్నీ వ్యాధి బారిన పడటంతో ఆయన జీవితం ఒక్కసారిగా తలకిందు లైంది. కిడ్నీ ఫెయిల్యూర్‌తో ఆరోగ్యం క్షీణించడంతో పాటు అదే సమయంలో గుండెలో రంధ్రం ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. కిడ్నీ మార్పిడి కోసం జీవన్‌దాన్ పథకం కింద దరఖాస్తు చేసుకున్నప్పటికీ గుండె సం బంధిత సమస్య కారణంగా రిజిస్ట్రేషన్ సాధ్యం కాలేదు.

ఒక ఆపరేషన్ పూర్తయింది.. మరో పరీక్ష ఎదురైంది!

గుండె సమస్యకు ఇటీవల శస్త్రచికిత్స చేయించుకోగా సుమారు రూ.3 లక్షలు ఖర్చయ్యాయి. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని గుండె ఆపరేషన్ పూర్తి చేసుకున్న ఆయనకు ఇప్పుడు కిడ్నీ మార్పిడి రూపంలో మరో పెద్ద సవాలు ఎదురైంది. కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సకు సుమారు రూ.20 లక్షలు అవసరమవుతాయని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే వైద్య ఖర్చులతో ఆర్థికంగా చితికిపోయిన కుటుంబానికి ఇంతటి భారీ మొత్తాన్ని సమకూర్చుకోవడం భారంగా మారింది.

నాన్న కోసం ఎదురుచూస్తున్న చిన్నారులు..

మల్లికార్జునరావు తల్లి, భార్య, ఇద్దరు చిన్నారులు ఆయనపైనే ఆధారపడి జీవిస్తున్నారు. కుటుంబానికి అండగా నిలవాల్సిన ఆయన అనారోగ్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఓవైపు ఆరోగ్య సమస్యలు.. మరోవైపు ఆర్థిక ఇబ్బందులు.. ఇంకోవైపు తనపై ఆధారపడిన కుటుంబ భవిష్యత్తు ఆయనను కలవరపెడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో దాతలు, దయార్ద్ర హృదయులు స్పందించి కిడ్నీ మార్పిడి చికిత్సకు ఆర్థిక సహాయం అందించాలని మల్లికార్జునరావు వేడుకుంటున్నారు.

దాతలు తమకు తోచిన సహాయాన్ని గూగుల్ పే నంబర్ 9010201870కు లేదా ఎస్‌బీఐ కోదాడ మెయిన్ బ్రాంచ్ ఖాతా నంబర్ 20070785532, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ SBIN0006315 ద్వారా పంపించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

నిండు ప్రాణానికి అండగా ఉందాం..

ఒక్కొక్కరి చిన్న సహాయం సైతం ఓ నిండు ప్రాణానికి అండగా నిలవగలదు. మల్లికార్జునరావుకు అండగా నిలిచి ఆయన తిరిగి ఆరోగ్యంగా కుటుంబంతో కలిసి జీవించేలా చేయూతనివ్వాలని



మానవతావాదులు, జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలకు విజ్ఞప్తి. మీ సాయం ఆయన కుటుంబానికి కొండంత ధైర్యం.. ఆయన జీవితానికి కొత్త ఆశ!

బీసీ కులగణనపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పందించాలి

జనగణనపై బీసీల అభ్యంతరా లను స్వీకరించాలి

బీసీల అన్యాయంపై బీసీ సం ఘాలతో చర్చించాలి

బీసీ కాలమ్ చేర్చేవరకు ఉద్య మాన్ని ఆపేదిలేదు

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్



ప్రజా దీవెన, హైదరాబాద్: దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం నిర్వ హిస్తున్న జాతీయ జనగణనలో బీసీ లకు ఉన్న అభ్యంతరాలను చర్చించడానికి బీసీ సంఘాలకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా హైదరాబాద్ పర్యటన సంద ర్భంగా సమయం ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్య క్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ బిజె పి పార్టీ నేతలను ఆయన కోరా రు. శనివారం హైదరాబాదులోని బీసీ భవన్ లో బీసీ కుల సంఘా ల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి ఆధ్వర్యంలో బీసీ సంఘాల సమావేశం జరిగింది ఈ సమావే శానికి ముఖ్య అతిథిగా బీసీ సం క్షేమ సంఘం జాతీయ అధ్యక్షు లు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లా డుతూ నవంబర్ 2న హైదరాబా ద్ పర్యటనకు అమిత్ షా వస్తు న్న దరిమిలా బీసీలకు ఓబీసీ కా లం పెట్టకుండా జనాభా లెక్కలు సేకరిస్తున్న తరుణంలో బీసీలకు చాలా అన్యాయం జరుగుతుం దని, ఈ అన్యాయాన్ని సరిదిద్ద డానికి అమిత్ షా చర్యలు తీసు కోవాలని ఆయన కోరారు. బీసీ కుల గణన చేస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చి తీరా జన గణన చేపడుతున్న ఈ సమ యంలో ఎస్సీ, ఎస్టీల వలే బీసీ ల కు కూడా ప్రత్యేకమైన కాలం పె ట్టకుండా, ప్రతి కులానికి ఒక యూనిక్ కోడ్ కేటాయించకపో వ డంతో బీసీ కులగనన ప్రక్రియ మొత్తం నీరుగారి పోతుందని ఆ యన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం బీసీ కులాల లె క్కలు సేకరించకపోతే బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు ద క్కే పరిస్థితి లేదని, దేశంలో అన్ని వర్గాలకు జనాభా దామాష్ ప్రకా రం రాజ్యాంగబద్ధమైన రిజర్వేష న్లు కల్పిస్తున్న కేంద్రం బీసీల విష యంలో మాత్రం 60 శాతం జనా భా ఉంటే 27% రిజర్వేషన్లు క ల్పించడం మూలంగా స్వాతం త్రం సిద్ధించి 83 సంవత్సరాలు గ డిచిన బీసీలకు సామాజిక న్యా యం జరగడం లేదన్నారు బీసీ రి జర్వేషన్లు పెంచిన ప్రతిసారి న్యా యస్థానాలు కొట్టి వేస్తున్నాయని, బీసీల శాస్త్రీయమైన డేటా లేకుం డా బీసీ రిజర్వేషన్లు పెంచడానికి కోర్టులు అంగీకరించడం లేదని ఆయన తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం లో 2024 సంవత్సరంలో బీసీ కు లాల లెక్కలు సేకరించి బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగం లో 42 శాతం రిజర్వేషన్లు కల్పి స్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చట్టం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించారని, చట్టం చేసి కేంద్రా నికి పంపి సంవత్సర కాలం గడి చిన ఇంతవరకు ఆమోదం తెల పలేదని ఆయన అన్నారు. బీసీ కులగనన, రిజర్వేషన్లపై విధించి న 50% పరిమితి ఎత్తివేయాల ని, బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాల ని దేశవ్యాప్తంగా దశాబ్దాలుగా బీ సీలు పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్న ప్రభుత్వాలు పట్టించుకోకపోవ డం చాలా దుర్మార్గమన్నారు బీసీ డిమాండ్ ల సాధన కోసం గల్లీ నుండి ఢిల్లీ వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్నామని అందు లో భాగంగానే డిసెంబర్ 14 15 ఢిల్లీలో కూడా ఆందోళన చేపట్టా మని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. బీసీ సంఘాలకు కేంద్ర హోంమం త్రి సమయం ఇస్తే సంతోషిస్తాన ని, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా బీ సీల నిరసన ను తెలియజేస్తా మని జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలి పారు. ఈ సమావేశంలో బీసీ సం క్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వా హక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీని వాస్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తా టికొండ విక్రమ్ గౌడ్, బిసి యు వ జన సంఘం జాతీయ అధ్యక్షు లు కనకాల శ్యామ్ కుర్మా, యు వజన సంఘం వర్కింగ్ ప్రెసిడెం ట్ ఈడిగ శ్రీనివాస్ గౌడ్, బీసీ యువజన సంఘం ఉపాధ్యక్షు లు గూడూరు భాస్కర్ మేరు, ఇంద్రం రజక, అంతోజు బ్రహ్మచా రి, బండిగారి రాజు, బంగారు వెం కటేష్, తదితరులు పాల్గొన్నారు.


ఉరుమడ్లలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం

వేముల వీరేశం, గుత్తా అమిత్ రెడ్డి



ప్రజా దీవెన, చిట్యాల : రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పిలుపునిచ్చారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, సజావు గా సాగేందుకు అధికారులు, సంబంధిత సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన పీఏసీఎ స్--ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని విజయ డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కొనుగోళ్ల నుంచి ధాన్యం తరలింపు వరకు అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ సుంకరి మల్లేష్ గౌడ్, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నర్ర వినోద్ మోహన్ రెడ్డి, సర్పంచ్ సాగర్ల భాను శ్రీ, కాంగ్రెస్ పార్టీ చిట్యాల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లపు బుద్ధుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, ఉపసర్పంచ్ ఉయ్యాల నరేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, మాజీ ఉపసర్పంచ్ ఉయ్యాల లింగయ్య, వార్డు సభ్యులు జన్నపాల శ్రీను, పాకా ల దినేష్, మేడబోయిన స్వాతి శ్రీను, మర్రి పూలమ్మ, ఎలిమినేటి హరిప్రసాద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోలగోని నరసింహ, గుత్త రవీందర్ రెడ్డి, అనంతుల శంకరయ్య, బోయ స్వామి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి రైతులు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



ఉపాధ్యాయ డిమాండ్ల సాధనకు పిఆర్ టియు రాజీలేని పోరాటం

ఆత్మీయ సన్మాన సభలో

పిఆర్టియుటిఎస్ జిల్లా బాధ్యులు



ప్రజా దీవెన, దేవరకద్ర: ఉపాధ్యా య డిమాండ్ల సాధనకు పి ఆర్ టియుటిఎస్ రాజీ లేని పోరాటం చేస్తుందని మహబూబ్ నగర్ జి ల్లా పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు జి.మదన్ మోహన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి జి.సుధాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు వి.బుచ్చా రెడ్డి లు ఉ ద్ఘాటించారు. పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా శాఖ కు ఇటీవల జరిగిన ఎన్నికల్లో రెండవ సారి ఘన విజయం సాధించిన తదుపరి తొలిసారిగా దేవరకద్ర మండల పర్యటనకు వచ్చిన జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు బుచ్చా రెడ్డిలను పి ఆర్ టి యు టి ఎస్ మండల శాఖ అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన సభలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా బాధ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలోనే అతి పెద్ద ఉపాధ్యాయ ఉపాధ్యాయ సంఘంగా గుర్తింపు పొందిన పి ఆర్ టి యు ఉపాధ్యాయ సమస్యల సాధనకు అలుపెరగని కృషి చేస్తుందని అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు కొత్త పి ఆర్ సి సాధన... సి పి ఎస్ రద్దు... పాత పెన్షన్ పునరుద్ధరణయే ప్రధాన డిమాశీర్లుగా పి ఆర్ టి యు టి ఎస్ ఉద్యమిస్తుందని అన్నారు. ఉపాధ్యాయుల హక్కుల సాధనయే లక్ష్యంగా పి ఆర్ టి యు పనిచేస్తుశీదని అన్నారు. పి ఆర్ టి యు చెప్పింది చేస్తుంది...చేసింది చెప్తుందని అన్నారు. అందుకు గత పి ఆర్ సి లో 30 శాతం ఫిట్ మెంట్ సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. అదే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పించి మెప్పించి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నోటిఫికేషన్ ను సాధించిన ఘనత పి ఆర్ టి యు కు మాత్రమే దక్కుతుందని అన్నారు.ప్రభుత్వం పై ఒత్తిడి పెంచి ఆకర్షనీయమైన ఫిట్ మెంట్ తో పి ఆర్ సి ని సాధిస్తామని ఉపాధ్యాయులకు భరోసా ఇచ్చారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు శాపంగా మారిన సి పి ఎస్ ను రద్దు చేసేంత వరకు పి ఆర్ టి యు పోరాటం చేస్తుందని అన్నారు. ఉపాధ్యాయుల హక్కులను పరిరక్షించేది ఒక్క పి ఆర్ టి యు కు మాత్రమే సాధ్యమవుతుశీదని అన్నారు. కాగా అంతకు ముందు జడ్పీ హెచ్ ఎస్ కోయిల్ సాగర్ లో జరిగిన ఉద్యోగ విరమణ సభలో రామకృష్ణా రెడ్డి కవిత దంపతులను ఘనంగా సన్మానించి అభినందించారు. పాల్గొని సందర్భంగా వై. వి. రావు, అరుణ దేవి దంపతులను ఘనంగా సన్మానించారు. కాగా జిల్లా బాధ్యుల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో కోయిల్ సాగర్ జి హెచ్ యం కె.రమేష్, పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర సోషల్ మీడియా కమిటీ సభ్యులు లయన్ అశ్విని చంద్రశేఖర్ , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు రఘువర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు ప్రవీణ్ కుమార్,అబ్దుల్ ఖాదర్, సుందర్,మాధురి, గణేష్, కె.మురళీధర్, పురేందర్ రెడ్డి ,నాగార్జున రెడ్డి, సుదర్శన్, రాఘవేంద్ర స్వామి, అనంత రెడ్డి, రుషి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

బోధకుల పోస్టుల నియామ కానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజా దీవెన, నల్లగొండ టౌన్: నల్గొండ జిల్లాలోని 34 పీఎం శ్రీ పాఠశాలల్లో పూర్తిగా తాత్కాలిక, స్వల్పకాలిక ప్రాతిపదికన పనిచేసేందుకు అతిథి ప్రత్యేక అవసరాల విద్య బోధకుల పోస్టుల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.

మార్చి 2027 వరకు 5 నెలల పాటు తాత్కాలికంగా నెలకు 16,500 రూపాయల గౌరవ వేతనం పై పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ పోస్టులకు డిగ్రీతో పాటు, బీఈడీ లో ప్రత్యేక విద్య లేదా బీఈడీ జనరల్ ,ప్రత్యేక విద్యలో పీజీ ప్రొఫెషనల్ ,లేదా డిప్లమా, మానసిక వైకల్యం ,బహుళ వైకల్యం లేదా చలన వైకల్యం మస్తిస్కా పక్షవాతంలలో ప్రత్యేక విద్యలో పిజి డిప్లమా, దృష్టిలోపంలో సెకండరీ లెవెల్ టీచర్ ట్రైనింగ్ కోర్సు, బదిరులైతే బోధనలో సీనియర్ డిప్లమా, దృష్టిలోపం లో బీఏ, బీఈడీ చేసిన వారు అర్హులని ఆయన తెలిపారు. స్థానిక అభ్యర్థులకు స్థానిక గ్రామం, లేదా మండలం, మెరిట్ ప్రాతిపదికన ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని, అర్హులైన అభ్యర్థుల్లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు వారికి కేటాయించిన భవిత కేంద్రంలో / పాఠశాలలో పనిచేయాల్సి ఉంటుందని, ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు వారి అవసరాలను బట్టి సేవలను వినియోగించుకోవడం జరుగుతుందన్నారు.ఖాళీ పోస్టులు ఆయా మండలాల విద్యాశాఖ అధికారుల వద్ద జాబితా ఉంటుందని, దరఖాస్తు చేసుకునే వారు సంబంధిత పాఠశాల ఉన్న మండల విద్యాశాఖ అధికారికి స్వయంగా దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు తో పాటు, అన్ని విద్యార్హతల ధ్రువపత్రాల జిరాక్స్ కాపీలను, ప్రత్యేకించి ఎస్ ఎస్ సి, ఇతర అర్హతలు ,ఆర్ సి ఐ రిజిస్ట్రేషన్, స్థానిక ధ్రువపత్రం, నివాస ధ్రువపత్రం ,అనువాద ధ్రువత్రాలను జత చేసి నవంబర్ 5, సాయంత్రం 5 గంటల లోగా సమర్పించాలని ఆయన కోరారు .ఈ పోస్టు నియామకానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ ధ్రువపత్రాలు, ఆర్ సి ఐ రిజిస్ట్రేషన్ లను పరిశీలించి అభ్యర్థులను నియమించడం జరుగుతుందని, చివరి తేదీ తర్వాత వచ్చిన దరఖాస్తులను తిరస్కరించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

యువతుల అండాల అక్రమ వ్యాపారం గుట్టురట్టు

ఒక్కో యువతికి రూ.30 వేల ఆశ చూ పి

అండాల సేకరణ, ఐవీఎఫ్ కేం ద్రాలకు సరఫరా



ప్రజా దీవెన, హైదరాబాద్: హైద రాబాద్‌లో యువతుల అండాల అక్రమ సేకరణ, విక్రయాల వ్యవ హారం కలకలం రేపుతోంది. అ మాయక యువతులకు డబ్బు ఆశ చూపి వారి నుంచి అండాలు సేకరించి, వాటిని ఐవీఎఫ్ కేంద్రా లు, ఆస్పత్రులకు విక్రయిస్తున్న ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. ఈ వ్యవహారంలో కీల కంగా వ్యవహరిస్తున్న దుర్గాప్రసా ద్‌ను పోలీసులు అదుపులోకి తీ సుకున్నారు.పోలీసుల ప్రాథమిక విచారణ ప్రకారం.. ఒడిశా, బీహా ర్ తదితర రాష్ట్రాల నుంచి ఉపా ధి కోసం హైదరాబాద్‌కు వచ్చే యువతులను లక్ష్యంగా చేసుకు ని ఈ అక్రమ దందా సాగిస్తున్న ట్లు తెలుస్తోంది. ఒక్కో యువతికి సుమారు రూ.30 వేల వరకు చె ల్లిస్తామని ఆశ చూపి అండాలు సేకరిస్తున్నట్లు సమాచారం.

వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ముసుగులో దందా

రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ త హసీల్దార్ కార్యాలయం సమీపం లోని వెంకటేశ్వర కాలనీలో 'శెట్టి వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్' పేరుతో నిర్వహిస్తున్న ఇంట్లో ఈ కార్యక లాపాలు సాగుతున్నట్లు పోలీసు లు గుర్తించారు. సుమారు 16 మంది యువతుల నుంచి అండా లు సేకరించి వివిధ ఐవీఎఫ్ ఆ స్పత్రులకు సరఫరా చేస్తున్నట్లు విచారణలో వెల్లడైనట్లు సమా చారం.

ఇతర నగరాలకూ అండాల సరఫరా?

సేకరించిన అండాలను హైదరా బాద్‌తో పాటు ముంబై, ఢిల్లీ తదితర నగరాల్లోని ఐవీఎఫ్ కేంద్రా లు, ఆస్పత్రులకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో హార్మోన్ల సరఫరా, వినియోగానికి సంబం ధించిన అంశాలపైనా పోలీసులు దృష్టి సారించారు.విశ్వసనీయ స మాచారం మేరకు ఎల్బీనగర్ ఎ స్ఓటీ పోలీసులు దాడులు నిర్వ హించి దుర్గాప్రసాద్‌ను అదుపు లోకి తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి బేగంపేట, సరూర్ నగర్ ప్రాంతాల్లో రెండు ముఠాల కార్యకలాపాలపైనా పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు సమాచా రం. సుమారు 30 మంది యువ తులను అదుపులోకి తీసుకున్న ట్లు తెలుస్తోంది. యువతుల అండాల సేకరణ వె నుక ఇంకా ఎవరెవరి పాత్ర ఉం ది? ఏయే ఆస్పత్రులు, ఐవీఎఫ్ కేంద్రాలకు సరఫరా చేస్తున్నారు? ఈ వ్యవహారంలో నిబంధనల ఉ ల్లంఘనలు జరిగాయా? అనే కో ణాల్లో పోలీసులు దర్యాప్తు కొ న సాగిస్తున్నారు. పూర్తి విచారణ అనంతరం మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

హైదరాబాద్‌లో ఈడీ మెరుపు దాడులు

మూడు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు

రూ.24.76 కోట్ల సైబర్ మోసం కేసులో కీలక తనిఖీలు

స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ పేరుతో భారీ మోసాలకు పాల్పడినట్లు ఆరోపణలు



ప్రజా దీవెన, హైదరాబాద్: హైద రాబాద్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్ట రేట్ (ఈడీ) అధికారులు ఏకకా లంలో మూడు ప్రాంతాల్లో సోదా లు నిర్వహించడం కలకలం రేపిం ది. రూ.24.76 కోట్ల సైబర్ మో సం కేసుకు సంబంధించి ఈ తని ఖీలు చేపట్టినట్లు సమాచారం. ఈ కేసులో ఆరోపణలు ఎదు ర్కొంటున్న అలంరాజు సత్యనా రాయణ మూర్తికి చెందిన నివా సాలు, కార్యాలయాల్లో ఈడీ అ ధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ లో పెట్టుబడులు పెడితే భారీ లా భాలు వస్తాయంటూ ఆశ చూపి పలువురి నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఫోన్ కాల్స్, సోషల్ మీడియా సందేశాల ద్వారా బాధితులను సంప్రదించి పెట్టుబడుల పేరుతో మోసాలకు పాల్పడినట్లు ప్రాథమిక ఆరోపణలు వెల్లడి స్తున్నాయి. ఈ వ్యవహారంలో నగదు లావాదేవీలు, ఆర్థిక లావా దేవీల వివరాలు, కీలక పత్రాలపై ఈడీ అధికారులు ఆరా తీస్తున్న ట్లు తెలుస్తోంది.మూడు ప్రాంతా ల్లో సాగుతున్న ఈ సోదాలతో సైబర్ మోసం కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వ చ్చే అవకాశం ఉంది. ఈడీ తని ఖీలు పూర్తయి న తర్వాత దర్యా ప్తులో వెల్లడ య్యే వివరాలపై ఆ సక్తి నెలకొంది.

దేశ సమైక్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్





ప్రజా దీవెన, నల్లగొండ టౌన్: దేశ సమైక్యతను, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. భారత ఉక్కుమనిషి ,తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 151 వ జయంతిని పురస్కరించుకొని శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన "జాతీయ ఐక్యత దినోత్సవానికి" ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ యువకుడిగా ఉన్నప్పటినుండే భారతదేశ స్వాతంత్రం కోసం కృషి చేశారని, మహాత్మా గాంధీ పిలుపుమేరకు స్వాతంత్ర ఉద్యమంలో, సహాయ నిరాకరణ ఉద్యమంలో, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారని, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్ ల తో కలిసి భారతదేశ స్వాతంత్రం కోసం పని చేశారని, దేశ సమైక్యతను, సమగ్రతను కాపాడేందుకు ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. భారతదేశం స్వాతంత్రం పొందిన తర్వాత సంస్థనాల విలీనం సందర్భంగా హైదరాబాద్ సంస్థానాన్ని సర్దార్ వల్లభాయ్ పటేల్ 1948 సెప్టెంబర్ 17న విలీనం చేసిన తీరును అందరూ స్మరణకు తెచ్చుకోవాలన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలకు గుర్తుగా గుజరాత్ రాష్ట్రం,నర్మదా జిల్లాలోని కెవాడియాలో "స్టాచ్యూ ఆఫ్ యూనిటీని" నర్మదా నది ఒడ్డున ఏర్పాటు చేయడం జరిగిందని, జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా నుండి ఒక ప్రతినిధి బృందం కేవాడియా కు వెళ్లడం జరిగిందని తెలిపారు. జిల్లా, ప్రాంతాన్ని విచ్ఛిన్నం చేసే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, విచ్ఛిన్న శక్తుల ప్రయత్నాలను తిప్పి కొట్టాలని, దేశ సమైక్యతను, సమగ్రతను ప్రతి ఒక్కరు కాపాడేందుకు కృషి చేయాలని ఆయన పునరుద్ఘాటించారు."రాష్ట్రీయ ఏక్తా దివస్" సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వారందరి చేత జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్,కార్యాలయ సిబ్బంది, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

ప్రభుత్వ ఉద్యోగిగా వల్కి సతీష్ సేవలు మరువలేనివి

జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి పి. సాహితీ



ప్రజా దీవెన, నల్లగొండ టౌన్: జిల్లా జూనియర్ ఎంప్లాయిమెం ట్ అధికారిగా 35 సంవత్సరాల పాటు ఎంప్లాయిమెంట్ కార్యాల యంలో వల్కి సతీష్ అందించిన సేవలు మరువలేనివని జిల్లా ఎం ప్లాయిమెంట్ అధికారి పి. సాహి తీ అన్నారు.శనివారం జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం లో వల్కి సతీష్ పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. సుదీర్ఘ అనుభవం కలిగిన వల్కి సతీష్ తన ఉద్యోగ ప్రస్థానంలో ఎంతోమందికి సహాయ సహకారాలు అందించారని, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ అందరి మన్ననలు పొందారని కొనియాడారు. ఆయన సేవలు ఉ ద్యోగులకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జూనియర్ ఎంప్లాయిమెంట్ అధికారి వల్కి సతీష్ మాట్లాడుతూ.. తన ఉద్యోగ జీవితంలో సహకరించిన ఉన్నతాధికారులకు, సహచర ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగ జీవితంలో ఎదురైన అనుభవాలను, సహచరులతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం వల్కి సతీష్, ఆయన సతీమణి రాములమ్మ దంపతులను శాలువాలు, పూలమాలలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయిమెంట్ అధికారి ఎస్. మాధవరెడ్డి, టీఎన్జీవో నాయకులు హేమంత్ కుమార్, సీహెచ్. కృష్ణమోహన్, గడ్డం గిరిధర్, వై. బాబురావు, తులసిరామ్, ఏ. శ్రీనివాస్, బోనగిరి హరిప్రసాద్, దామోదర్, వై. మహేష్ , శివకుమార్, సతీష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఎంపిక



ప్రజా దీవెన, నల్లగొండ టౌన్: మహాత్మా గాంధీ విశ్వవిద్యాల యం, ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యం లో వికసిత్ భారత్--2026--2 027 కార్యక్రమంలో భాగంగా ఉ మ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని ఎన్ఎస్ఎస్ (NSS) వాలంటీర్ల ఎంపిక చేసారు. ఈ ఎంపికకు వివిధ కళాశాలల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాలంటీర్ల ప్రతిభ, నాయకత్వ లక్షణాలు, సామాజిక సేవ పట్ల ఆసక్తి, బాధ్యతాయుతమైన ప్రవర్తన వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఎంపిక జరిగినట్టు ఎన్ ఎస్ ఎస్ కోర్డినేటర్ డా వెంకటరమణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వాలంటీర్లను ఉద్దేశించి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కొప్పుల అంజిరెడ్డి మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో యువత చురుకుగా పాల్గొనాలని, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. ఎంపిక ప్రక్రియను పరిశీలించేందుకు జ్యూరీ సభ్యులుగా జలసాధన సమితి అధ్యక్షుడు దుశ్చర్ల సత్యనారాయణ, సామాజికవేత్త సురేష్ గుప్తా, డా శశిధర్, జి.నర్సింహా, డాక్టర్ లక్ష్మీప్రభ, జిల్లా యువజన అధికారి గౌతమ్ రెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్లు రమేష్ నాయక్, షరీఫ్, ఆనంద్, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ నగరాన్ని సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం

ప్రతి డివిజన్ అభివృద్ధికి రూ.5 లక్షలు
మంత్రి కోమటిరెడ్డి సహకారంతో
భారీగా అభివృద్ధి పనులు
మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి



ప్రజా దీవెన, నల్లగొండ: నల్లగొండ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా నగరంలోని ప్రతి డివిజన్‌ను సమానంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. శనివారం నిర్వహించిన మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి డివిజన్ అభివృద్ధి కోసం రూ.5 లక్షలు కేటాయించినట్లు మేయర్ తెలిపారు. ఎన్నికల వరకే రాజకీయాలు పరిమితం కావాలని, ఎన్నికల అనంతరం నగర అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నల్లగొండ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే చాయా సోమేశ్వరాలయ అభివృద్ధికి రూ.20 కోట్లు కేటాయించడంతోపాటు, సాగర్ రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్, భూగర్భ డ్రైనేజీ (యూజీడీ) తదితర అభివృద్ధి పనులకు మరో రూ.20 కోట్లు మంజూరైనట్లు వివరించారు. ఈ పనులకు శంకుస్థాపన కూడా పూర్తయిందని తెలిపారు.

సమస్యలపై గళమెత్తిన కార్పొరేటర్లు

సమావేశంలో పలువురు కార్పొరేటర్లు తమ డివిజన్లలో నెలకొన్న సమస్యలను మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. నగరంలో కోతుల బెడద తీవ్రంగా ఉందని, వాటి దాడుల్లో వృద్ధులు, చిన్నారులు గాయపడుతున్నారని పెరిక స్వాతి, ఇబ్రహీం, అల్లి సుభాష్ ఆందోళన వ్యక్తం చేశారు. తాగునీటి పైపులైన్ల లీకేజీలతో కొన్ని ప్రాంతాల్లో నీరు కలుషితమవుతోందని, తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. బీఆర్ఎస్ కార్పొరేటర్ మందడి లిఖితరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలోనే నల్లగొండలో రోడ్ల విస్తరణ, సెంట్రల్ లైటింగ్, జంక్షన్ల అభివృద్ధి వంటి పనులు చేపట్టినట్లు గుర్తుచేశారు. తన డివిజన్‌లో పారిశుద్ధ్య సిబ్బంది కేటాయింపులో వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. కార్పొరేటర్ దొడ్డి రమేష్ తన డివిజన్‌లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, సర్వీస్ రోడ్డు లేక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లకు అర్హులైన లబ్ధిదారుల ఎంపికలో వివక్ష లేకుండా చూడాలని కోరారు. 9వ డివిజన్ కార్పొరేటర్ పిల్లి కృష్ణంరాజు తాగునీటి సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చినా పరిష్కారం కావడం లేదని అన్నారు. దేవీ నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల తొలగింపుపైనా ప్రశ్నించారు. సాగర్ రోడ్డు అభివృద్ధి పనుల్లో భాగంగా వ్యాపారులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా దుకాణాలు తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. 36వ డివిజన్ కార్పొరేటర్ గంట్ల అనంతరెడ్డి ఆదర్శ కాలనీలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని, కోతుల సమస్యను పరిష్కరించాలని, వైకుంఠధామాల్లో కనీస సదుపాయాలు కల్పించాలని కోరారు. చాయా సోమేశ్వరాలయంలో చేపట్టనున్న అభివృద్ధి పనుల్లో ప్రత్యేకంగా గార్డెన్ ఏర్పాటు చేయాలని సూచించారు.

సమస్యల పరిష్కారానికి మేయర్ హామీ

కార్పొరేటర్లు ప్రస్తావించిన సమ స్యలన్నింటినీ పరిశీలించి త్వర లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి హామీ ఇ చ్చారు. అనంతరం సమావేశం లో ప్రవేశపెట్టిన ఎజెండాను ఆమోదించినట్లు ప్రకటించారు. ఈ సమావే శంలో డిప్యూటీ మే యర్ అమీర్ అష్రఫీ, కార్పొరేషన్ కమిషనర్ బి. వంశీకృష్ణ, ప లు వురు కార్పొరేటర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





సర్దార్ వల్లభభాయ్ పటేల్‌కు ఘనంగా నివాళి



ప్రజా దీవెన, నల్లగొండ క్రైమ్: స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ తొలి ఉప ప్రధానమంత్రి, ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని శనివారం నల్గొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సర్దార్ వల్లభభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సర్దార్ వల్లభభాయ్ పటేల్ భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా, స్వాతంత్ర్యం అనంతరం అనేక సంస్థానాలను ఏకం చేసి బలమైన, సమైక్య భారతదేశ నిర్మాణానికి విశేష కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. ఆయన దృఢ సంకల్పం, నాయకత్వ లక్షణాలు, దేశం పట్ల అచంచలమైన నిబద్ధత నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. దేశంలోని భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుతూ ప్రజలందరిలో జాతీయ సమైక్యతా భావాన్ని పెంపొందించడంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వం, భద్రతను కాపాడటం ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యత అని ఎస్పీ గారు స్పష్టం చేశారు. కుల, మత, ప్రాంత, భాషా భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెలగాలని, దేశ అభివృద్ధి, శాంతిభద్రతలు, సామాజిక సామరస్యానికి తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ ప్రజల భద్రతతో పాటు దేశ అంతర్గత భద్రత పరిరక్షణకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, విధి నిర్వహణలో అంకితభావం, క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఆశయాలు, ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని దేశ సమైక్యతను మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, జాతీయ ఐక్యత సందేశాన్ని సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు చేరవేయాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్,ఏ. ఓ శివప్రసాద్,ఎస్బి డిఎస్పీ మల్లారెడ్డి, ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాసులు, సీఐలు ఆర్.ఐలు,మరియు సిబ్బంది పాల్గొన్నారు.

కేసుల్లో శిక్షల శాతం పెంచేలా సమర్థవంతంగా పనిచేయాలి

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



ప్రజా దీవెన నల్లగొండ క్రైమ్: కోర్టుల్లో కేసుల విచారణలో నిందితులకు శిక్షలు పడే కన్విక్షన్ శాతాన్ని మరింత పెంచే దిశగా కోర్టు డ్యూటీ అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కోర్టు డ్యూటీ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ కేసుల విచారణలో ఎలాంటి లోపాలకు తావులేకుండా ప్రతి కేసులో నేర నిరూపణ జరిగేలా సంబంధిత అధికారుల మధ్య సమన్వయం ఉండాలని తెలిపారు. ప్రతి కేసులో దర్యాప్తు సమయంలో సేకరించిన ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాలు, వైద్య నివేదికలు, ఇతర కీలక పత్రాలను కోర్టులో సమర్పించే విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా దర్యాప్తు అధికారులతో కోర్టు డ్యూటీ అధికారులు నిరంతరం సమన్వయం చేసుకోవాలని తెలిపారు. కేసుల విచారణలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. కోర్టుల నుంచి జారీ అయ్యే సమన్లు, వారెంట్ల అమలులో ఎలాంటి జాప్యం జరగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సాక్షులు నిర్ణీత సమయానికి కోర్టుకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమన్లు అందజేయడంలో లేదా సాక్షుల హాజరులో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వాటిని వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రతి కేసు విచారణ పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, తదుపరి విచారణ తేదీలు, కోర్టు ఆదేశాలు, కేసుల ప్రస్తుత పరిస్థితిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అదేవిధంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో నిరంతరం సమన్వయం కొనసాగించాలని, కేసుల విచారణకు ముందుగానే సంబంధిత కేసు వివరాలు, సాక్ష్యాధారాలు, సాక్షుల వివరాలను వారికి అందుబాటులో ఉంచాలని తెలిపారు. విచారణ సమయంలో ప్రాసిక్యూషన్ తరఫున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు సమన్వయం చేసుకోవాలని, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సూచించే అంశాలను సంబంధిత దర్యాప్తు అధికారుల దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు చేపట్టేలా చూడాలని ఆదేశించారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, పోక్సో కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎస్పీ సూచించారు. ఈ కేసుల విచారణలో సాక్షుల హాజరు, సాక్ష్యాధారాల సమర్పణ, కోర్టు ప్రక్రియలను నిరంతరం పర్యవేక్షించాలని, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమన్వయం చేసుకుంటూ నిందితులకు చట్టప్రకారం శిక్షలు పడేలా కృషి చేయాలని తెలిపారు. కేసుల్లో కన్విక్షన్ శాతం పెంపునకు ప్రతి కోర్టు డ్యూటీ అధికారి తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, కేసుల విచారణలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి పరిష్కరించడంలో చొరవ చూపాలని అన్నారు. కోర్టుల్లో నిందితులకు శిక్షలు పడేలా సమర్థవంతమైన సమన్వయం చేసి, కన్విక్షన్ శాతం పెంపులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులను జిల్లా ఎస్పీ గారు అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పి రమేష్, సీఐలు శ్రీను నాయక్, బీషన్న, సంబంధిత పోలీస్ అధికారులు, కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.



ఐదో టీ20లో భారత్ భారీ మార్పులు?

చివరి టీ20లో మార్పులకు భారత్ యోచన
వైభవ్ సూర్యవంశీకి అవకాశం దక్కే ఛాన్స్
సంజూ శాంసన్ స్థానంపై ఉత్కంఠ
శ్రేయస్ అయ్యర్ భారీ ఇన్నింగ్స్‌పై ఆశలు
కుల్దీప్, వరుణ్‌లకు చోటు దక్కవచ్చన్న కోచ్



న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌ను విజయంతో ముగించడమే లక్ష్యంగా టీమిండియా చివరి పోరుకు సిద్ధమవుతోంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇప్పటికే 3-1తో ఆధిక్యంలో ఉన్నప్పటికీ.. ఆక్లాండ్‌లో ఎదురైన 87 పరుగుల భారీ ఓటమి భారత జట్టును ఆలోచనలో పడేసింది. దీంతో ఆదివారం హామిల్టన్‌లో జరిగే ఐదో టీ20లో తుది జట్టులో కొన్ని మార్పులు చేసే అవకాశం కనిపిస్తోంది. ముఖ్యంగా యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీకి అవకాశం కల్పిస్తారా? సంజూ శాంసన్‌ను పక్కన పెడతారా? అన్నది ఆసక్తికరంగా మారింది. సిరీస్ తొలి మ్యాచ్‌లో 67 పరుగులు చేసిన సంజూ.. ఆ తర్వాత వరుసగా 14, 18, 4 పరుగులకే పరిమితమయ్యాడు. దీంతో అతడి స్థానంలో వైభవ్‌ను ఆడించే అవకాశాలున్నాయని విశ్లేషకులు అంటున్నారు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కూడా నిలకడగా రాణించలేకపోతున్నాడు. వెస్టిండీస్‌తో లక్నోలో తొలి టీ20 సెంచరీ సాధించిన తర్వాత గత ఎనిమిది ఇన్నింగ్స్‌ల్లో 40, 1, 16, 22, 42, 7, 5, 22 పరుగులు మాత్రమే చేశాడు. చివరి మ్యాచ్‌లో భారీ ఇన్నింగ్స్ ఆడాలని అతడు భావిస్తున్నాడు.

నమన్ ధీర్, నితీశ్ కుమార్ రెడ్డి లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌తో ఉపయోగపడుతున్నా.. బంతితో మాత్రం ఇంకా ప్రభావం చూపలేదు. మరోవైపు పరిస్థితులను బట్టి కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తిలను తుది జట్టులోకి తీసుకునే అవకాశముందని స్పిన్ బౌలింగ్ కోచ్ సాయిరాజ్ బహుతులే సంకేతాలిచ్చాడు. అయితే, వీరిలో ఒకరిని తీసుకోవాలంటే నమన్ ధీర్‌ను తప్పించాల్సి రావచ్చు. అలా చేస్తే బ్యాటింగ్ డెప్త్ తగ్గడంతో పాటు పార్ట్‌టైమ్ ఆఫ్‌స్పిన్ సేవలూ దూరమవుతాయి. మరోవైపు గ్లెన్ ఫిలిప్స్ ఫామ్‌పై న్యూజిలాండ్ భారీ ఆశలు పెట్టుకుంది. ఆక్లాండ్‌లో అద్భుత సెంచరీ చేసిన అతడు.. నాలుగు మ్యాచ్‌ల్లో 276 పరుగులు చేశాడు. ఐదు మ్యాచ్‌ల ద్వైపాక్షిక టీ20 సిరీస్‌లో న్యూజిలాండ్ తరఫున అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో మార్క్ చాప్‌మన్ (290) తర్వాతి స్థానంలో ఉన్నాడు. ఆక్లాండ్‌లో అర్ధశతకం బాదిన మైకేల్ బ్రేస్‌వెల్ కూడా మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఇరు జట్ల స్పిన్నర్ల మధ్య పోటీ కూడా కీలకం కానుంది. న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ ఈ సిరీస్‌లో నిలకడగా బౌలింగ్ చేస్తున్నాడు. శాంట్నర్ 55 శాతం బంతులను ఫుల్‌గా వేయగా, అక్షర్ 72 శాతం బంతులను షార్ట్‌గా సంధించాడు. హామిల్టన్ మైదానం కూడా చిన్నదే కావడంతో ఎడమచేతి వాటం స్పిన్నర్ల వ్యూహాలు మ్యాచ్ ఫలితంపై ప్రభావం చూపనున్నాయి. నవంబర్ 1న మధ్యాహ్నం 12.30 గంటలకు హామిల్టన్‌లోని సెడ్డన్ పార్క్‌లో ఈ మ్యాచ్ జరగనుంది. టీవీలో సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ఛానళ్లలో ప్రత్యక్ష ప్రసారం కానుంది. సోనీ లివ్ యాప్, వెబ్‌సైట్‌లోనూ లైవ్ స్ట్రీమింగ్ అందుబాటులో ఉంటుంది.

న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్.. భారత జట్టులో కీలక మార్పు



న్యూజిలాండ్‌తో జరిగే ఐదు వన్డేల సిరీస్‌లో తొలి మూడు మ్యాచ్‌లకు భారత జట్టులో జమ్మూ కశ్మీర్ పేసర్ ఆకిబ్ నబీకి చోటు దక్కింది. తొలుత చివరి రెండు వన్డేలకే ఎంపికైన అతడిని తాజాగా తొలి మూడు మ్యాచ్‌లకు కూడా అందుబాటులో ఉండేలా సెలక్షన్ కమిటీ నిర్ణయం తీసుకుంది. ఈ మార్పును బీసీసీఐ శనివారం ప్రకటించింది. నవంబర్ 4 నుంచి ఈ సిరీస్ ప్రారంభం కానుంది. తొడ కండర గాయం నుంచి పూర్తిగా కోలుకునేందుకు మరింత సమయం అవసరం కావడంతో పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ న్యూజిలాండ్ పర్యటనకు దూరమయ్యాడు. అతడి స్థానంలో ఆకిబ్ నబీకి అవకాశం కల్పించారు. ఇటీవల న్యూజిలాండ్‌లో జరిగిన భారత్-ఏ, న్యూజిలాండ్-ఏ తొలి అనధికారిక టెస్టులో నబీ ఆరు వికెట్లు పడగొట్టాడు. అంతకుముందు ఇరానీ కప్‌లో జమ్మూ కశ్మీర్ తరఫున 'రెస్ట్ ఆఫ్ ఇండియా'పై నాలుగు వికెట్లు తీశాడు. అయితే, అంతర్జాతీయ వన్డేల్లో నబీకి తొలి అనుభవం ఆశించిన స్థాయిలో సాగలేదు. సెప్టెంబర్ 30న గువాహటిలో వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో అరంగేట్రం చేసిన అతడు 8.5 ఓవర్లలో 84 పరుగులు సమర్పించుకున్నాడు. ఆ తర్వాతి మ్యాచ్‌లో తుది జట్టులో చోటు దక్కలేదు. అయినప్పటికీ దేశవాళీ క్రికెట్‌లో అతడి ప్రదర్శన ఆకట్టుకుంది. 2025-26 రంజీ ట్రోఫీలో జమ్మూ కశ్మీర్ తొలిసారి టైటిల్ గెలవడంలో కీలక పాత్ర పోషించిన నబీ.. 60 వికెట్లు పడగొట్టాడు. తొలి మూడు వన్డేలకు శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. చివరి రెండు మ్యాచ్‌లకు శ్రేయస్ అయ్యర్ నాయకత్వం వహిస్తాడు. మూడో వన్డే తర్వాత గిల్, కేఎల్ రాహుల్ జట్టును వీడి టెస్టు సిరీస్‌కు సిద్ధమవుతారు. భారత్-న్యూజిలాండ్ మధ్య రెండు టెస్టుల సిరీస్ కూడా జరగనుంది. తొలి మూడు వన్డేలకు భారత జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), అక్షర్ పటేల్, నమన్ ధీర్, అన్షుల్ కాంబోజ్, గుర్నూర్ బ్రార్, రుతురాజ్ గైక్వాడ్, అర్ష్‌దీప్ సింగ్, ఇషాన్ కిషన్, మహమ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, నితీశ్ కుమార్ రెడ్డి (తొలి వన్డేకే), ఆకిబ్ నబీ చివరి రెండు వన్డేలకు భారత జట్టు: శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, తిలక్ వర్మ, ఇషాన్ కిషన్ (వైస్ కెప్టెన్, వికెట్ కీపర్), అక్షర్ పటేల్, నమన్ ధీర్, ఆకిబ్ నబీ, గుర్నూర్ బ్రార్, రుతురాజ్ గైక్వాడ్, అర్ష్‌దీప్ సింగ్, కుమార్ కుశాగ్ర (వికెట్ కీపర్), మహమ్మద్ సిరాజ్, యశ్ ఠాకూర్, కుల్దీప్ యాదవ్

విండీస్ చేతిలో బంగ్లాదేశ్ ఓటమి

భారత్‌కు అలా కలిసొచ్చింది!



బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టెస్టులో వెస్టిండీస్ ఘన విజయం సాధించింది. ఈ ఫలితం వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) పాయింట్ల పట్టికలో టీమిండియాకు అనూహ్యంగా కలిసొచ్చింది. బంగ్లాదేశ్ ఓటమితో భారత్ ఐదో స్థానం నుంచి నాలుగో స్థానానికి ఎగబాకింది. ఢాకా సమీపంలోని షేర్-ఏ-బంగ్లా స్టేడియంలో శనివారం ముగిసిన ఈ టెస్టులో, నాలుగో రోజు వెస్టిండీస్ 170 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని సునాయాసంగా ఛేదించింది. ఓపెనర్ బ్రాండన్ కింగ్ అజేయంగా 81 పరుగులు చేయగా, కావెమ్ హాడ్జ్ 31 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. దీంతో విండీస్ జట్టు కేవలం 35.1 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 8 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని అందుకుంది. ఈ మ్యాచ్‌కు ముందు, బంగ్లాదేశ్ 55.56% పాయింట్లతో నాలుగో స్థానంలో, భారత్ 51.52% పాయింట్లతో ఐదో స్థానంలో కొనసాగాయి. తాజా ఓటమితో బంగ్లాదేశ్ పర్సంటేజ్ ఆఫ్ పాయింట్స్ (పీఏ) 47.62%కి పడిపోయింది. దీంతో వారు భారత్ కంటే కిందకు, అంటే ఐదో స్థానానికి చేరారు. ఫలితంగా టీమిండియా ఎలాంటి మ్యాచ్ ఆడకుండానే నాలుగో స్థానానికి ఎగబాకింది. మరోవైపు, ఈ విజయంతో వెస్టిండీస్ పీసీటీ 20.83% నుంచి 26.92%కి పెరిగింది. ప్రస్తుతం 8వ స్థానంలో ఉన్నప్పటికీ, ఏడో స్థానంలో ఉన్న శ్రీలంక (33.33%)కు మరింత చేరువైంది. విజయం అనంతరం విండీస్ కెప్టెన్ రోస్టన్ ఛేజ్ మాట్లాడుతూ.. "ర్యాంకింగ్స్‌లో పైకి వెళ్లే లక్ష్యంతోనే ఇక్కడికి వచ్చాం. ఈ రెండు టెస్టులు గెలిచి పట్టికలో కనీసం ఐదు లేదా ఆరో స్థానంలో నిలవాలనుకుంటున్నాం" అని తమ లక్ష్యాన్ని స్పష్టం చేశాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే, తొలి ఇన్నింగ్స్‌లో బంగ్లాదేశ్ 272 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ షాద్మాన్ ఇస్లాం (105) సెంచరీతో ఆకట్టుకున్నాడు. విండీస్ బౌలర్ జోమెల్ వారికన్ ఐదు వికెట్లతో రాణించాడు. అనంతరం విండీస్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 245 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో బంగ్లాదేశ్ కేవలం 142 పరుగులకే కుప్పకూలింది. రోస్టన్ ఛేజ్ 5 వికెట్లు, వారికన్ 4 వికెట్లు పడగొట్టి బంగ్లా పతనాన్ని శాసించారు. స్వల్ప లక్ష్యాన్ని విండీస్ బ్యాటర్లు సులభంగా ఛేదించారు.

టెస్టు క్రికెట్లో రబాడ సరికొత్త చరిత్ర.. డేల్ స్టెయిన్ రికార్డు బ్రేక్



దక్షిణాఫ్రికా స్టార్ ఫాస్ట్ బౌలర్ కగిసో రబాడ టెస్ట్ క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. బంతుల పరంగా అత్యంత వేగంగా 350 వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. ఆస్ట్రేలియాతో కేప్‌టౌన్‌లోని న్యూలాండ్స్ వేదికగా జరుగుతున్న మూడో టెస్టు ఐదో రోజు ఆటలో ఈ అరుదైన మైలురాయిని అందుకున్నాడు. సిరీస్ విజేతను నిర్ణయించే ఈ మ్యాచ్‌లో 288 పరుగుల లక్ష్య ఛేదనకు ఆస్ట్రేలియా బరిలో దిగగా, ఈ ఇన్నింగ్స్‌లోనే రబాడ ఈ ఘనత సాధించాడు. ఆసీస్ స్టార్ బ్యాటర్ ట్రావిస్ హెడ్‌ను ఔట్ చేయడం ద్వారా తన 350వ వికెట్‌ను ఖాతాలో వేసుకున్నాడు. ఈ ఫీట్ సాధించడానికి రబాడకు కేవలం 13,808 బంతులు మాత్రమే అవసరమయ్యాయి. ఇంతకుముందు ఈ రికార్డు దక్షిణాఫ్రికాకే చెందిన మరో దిగ్గజ పేసర్ డేల్ స్టెయిన్ (14,719 బంతులు) పేరిట ఉండేది. ఇప్పుడు రబాడ తన సహచరుడిని అధిగమించి అగ్రస్థానంలో నిలిచాడు. ఈ జాబితాలో పాకిస్థాన్ మాజీ పేసర్ వకార్ యూనిస్ (14,905 బంతులు) మూడో స్థానంలో ఉన్నాడు. ఆడిన మ్యాచ్‌ల పరంగా చూసినా రబాడ అద్భుతమైన రికార్డును సొంతం చేసుకున్నాడు. అతను తన 75వ టెస్టు మ్యాచ్‌లోనే ఈ ఘనతను అందుకున్నాడు. ఫాస్ట్ బౌలర్లలో అత్యంత వేగంగా 350 వికెట్లు తీసిన వారిలో వెస్టిండీస్ లెజెండ్ మాల్కం మార్షల్‌తో కలిసి సంయుక్తంగా నాలుగో స్థానంలో నిలిచాడు. ఈ జాబితాలో న్యూజిలాండ్ దిగ్గజం రిచర్డ్ హ్యాడ్లీ, డేల్ స్టెయిన్ (69 టెస్టులు) అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. ఈ మ్యాచ్‌లో రబాడ ఆరంభం నుంచే అద్భుత ప్రదర్శన కనబరిచాడు. ఐదో రోజు ఆటలో బంతిని అందుకున్న అతను, తను వేసిన మొదటి ఓవర్‌లోనే ఆస్ట్రేలియాను కోలుకోలేని దెబ్బ తీశాడు. ఓపెనర్ మాట్ రెన్‌షా, వన్‌డౌన్ బ్యాటర్ మార్నస్ లబుషేన్‌లను పెవిలియన్‌కు పంపి దక్షిణాఫ్రికాకు అదిరిపోయే ఆరంభాన్నిచ్చాడు. ఈ ప్రదర్శనతో రబాడ తన జట్టు విజయావకాశాలను గణనీయంగా పెంచాడు. కాగా, లంచ్ విరామానికి ఆసీస్ రెండో ఇన్నింగ్స్ లో 60 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి విలవిల్లాడుతోంది. మరో మూడు వికెట్లు తీస్తే మ్యాచ్ తో పాటు సిరీస్ కూడా దక్షిణాఫ్రికా వశం అవుతుంది.

న్యూజిలాండ్ 'ఎ'తో రెండో టెస్ట్

మళ్లీ విఫలమైన జైస్వాల్.. తొలిరోజు ఇండియా 'ఎ' కష్టాలు



న్యూజిలాండ్ పర్యటనలో ఉన్న భారత 'ఎ' జట్టుకు కష్టాలు కొనసాగుతున్నాయి. న్యూజిలాండ్ 'ఎ'తో జరుగుతున్న రెండో అనధికారిక టెస్టులో తొలి రోజైన శనివారం, భారత 'ఎ' బ్యాటింగ్ లైనప్ తడబడింది. ముఖ్యంగా, టీమిండియా టెస్ట్ ఓపెనర్ యశస్వి జైస్వాల్ పేలవ ఫామ్ కొనసాగించడం ఆందోళన కలిగిస్తోంది. క్రైస్ట్‌చర్చ్‌లోని హాగ్లీ ఓవల్ మైదానంలో ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో, కివీస్ బౌలర్ ఫ్రేజర్ షీట్ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్లోనే జైస్వాల్ ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. ఈ పర్యటనలో అతను వరుసగా విఫలమవుతున్నాడు. తొలి అనధికారిక టెస్టులో 17, 5 పరుగులు మాత్రమే చేసిన జైస్వాల్, ఈ మ్యాచ్‌లోనూ నిరాశపరిచాడు. ఆ తర్వాత సాయి సుదర్శన్, యశ్ రాథోడ్, స్మరన్ రవిచంద్రన్ కూడా స్వల్ప స్కోర్లకే పెవిలియన్ చేరారు. దీంతో తొలి గంటలోనే భారత్ నాలుగు కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. కివీస్ బౌలర్ ఫ్రేజర్ షీట్ మూడు వికెట్లతో భారత టాపార్డర్‌ను దెబ్బతీశాడు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో దేవదత్ పడిక్కల్ ఒంటరి పోరాటం చేశాడు. నిలకడగా ఆడుతూ 80 పరుగులు సాధించాడు. అయితే, సెంచరీకి చేరువవుతున్న సమయంలో బంతిని వికెట్ల మీదకు ఆడుకుని (చాప్డ్ ఆన్) నిరాశగా వెనుదిరిగాడు. పడిక్కల్ అవుటైన తర్వాత, వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుందర్ కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశారు. ఈ జోడీ జాగ్రత్తగా ఆడి, 87 బంతుల్లో 23 పరుగులు జోడించి వికెట్ల పతనాన్ని అడ్డుకుంది. న్యూజిలాండ్‌తో జరగనున్న రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు సన్నాహకంగా ఈ అనధికారిక టెస్టులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో, కీలక ఓపెనర్ అయిన జైస్వాల్ ఫామ్ కోల్పోవడం భారత జట్టు యాజమాన్యానికి కొత్త తలనొప్పిగా మారింది.



44 వయసు అంటే నమ్మేదెలా శ్రీయా?

భారతీయ చలనచిత్ర పరిశ్రమలో చాలామంది కథానాయికలు విదేశీ మోడల్స్ లేదా విదేశీ క్రీడాకారులను పెళ్లాడి వ్యక్తిగత జీవితంలో స్థిరపడిన సందర్భాలు ఉన్నాయి. అయితే అందులో కొన్ని బంధాలు ఆశించిన స్థాయిలో కొనసాగక ముగిసిపోవడం చూశాం. కానీ దానికి భిన్నంగా సీనియర్ కథానాయిక శ్రియా శరణ్ ఒక విదేశీ క్రీడాకారుడిని వివాహం చేసుకుని ఎంతో సంతోషకరమైన కుటుంబ జీవితాన్ని గడుపుతున్నారు. పెళ్లయి ఒక పాపకు తల్లి అయినా వ్యక్తిగత బాధ్యతలను నెరవేరుస్తూనే తన గ్లామర్ అండ్ యాక్టింగ్ కెరీర్‌ను అద్భుతంగా బ్యాలెన్స్ చేయడం అందరినీ ఆకట్టుకుంటోంది. తాజాగా శ్రియా శరణ్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసిన కొత్త ఫోటోషూట్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోషూట్‌లో శ్రియ తన బిగి అందాలను ప్రదర్శిస్తూ అభిమానుల్లో హుషారు పెంచారు. ప్రత్యేకమైన డిజైనర్ శారీకి తగ్గట్టుగానే క్రిస్టల్స్.. గోల్డెన్ జరీ లుక్‌తో మెరిసిపోతున్న ఆ బ్లౌజ్ నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటోంది. పెళ్లై పిల్లలు ఉన్నా శ్రియలో చెక్కుచెదరని రూపాన్ని, ఫిట్‌నెస్‌ను చూసి నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. అంతేకాదు శ్రీయ అందానికి ఫిదా అయిపోయిన అభిమానులు అప్పుడే 44 వయసు అంటే నమ్మేదెలా? అంటూ కాంప్లిమెంట్లు ఇస్తున్నారు. దాదాపు పాతికేళ్ల క్రితం ఇష్టం సినిమాతో తెలుగు తెరపై అడుగుపెట్టిన శ్రీయ ఇప్పటికీ తన అందాన్ని అంతే క్లాసీగా మెయింటెయిన్ చేయడం ఆశ్చర్యపరుస్తోందని అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ ప్రత్యేకమైన ఈవెంట్ లుక్ వెనుక పెద్ద ఫ్యాషన్ టీమ్ శ్రమ ఉందనే చెప్పాలి. ఐటిఆర్ హెచ్ రిధి బన్సాల్ బ్రాండ్‌కు చెందిన దుస్తులను ప్రముఖ స్టైలిస్ట్ మోహిత్ రాయ్, నన్నికా భూప్తాని ఎంతో ఆకర్షణీయంగా స్టైలింగ్ చేశారు. దీనికి జకార్తీ జ్యువెలరీ అందించిన ఆభరణాలు మరింత శోభను తెచ్చాయి. ఈ అద్భుతమైన ఫోటోలను పోస్ట్ చేస్తూ తనకు సహకరించిన స్టైలింగ్ అండ్ మేకప్ టీమ్‌కు శ్రియ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు.



'వారణాసి'కి మళ్లీ అదే ప్లానా!

'ఆర్ఆర్ఆర్' థియేటర్లలో విడుదలైన కొన్ని నెలల తర్వాత వరల్డ్ వైడ్ సినీ ప్రముఖులు ఆ సినిమా గురించి మాట్లాడటం మొదలుపెట్టారు. అప్పటికే భారీ వసూళ్లు సాధించినా, ఓటీటీలోకి వచ్చాక మరో రకమైన ఆదరణ దక్కింది. రాజమౌళి కూడా ఆ రెస్పాన్స్ చూసి ఆశ్చర్యపోయారు. ఇప్పుడు మహేష్‌బాబుతో చేస్తున్న 'వారణాసి' విషయంలో మరోసారి అలాంటి అవకాశం కనిపిస్తోంది. లేటెస్ట్ గా ఈ సినిమా ఓటీటీ హక్కుల గురించి వినిపిస్తున్న వార్త అందుకు కారణం. 'వారణాసి' డిజిటల్ హక్కులను ఒకే సంస్థకు కాకుండా నెట్‌ఫ్లిక్స్, జియోహాట్‌స్టార్‌కు విడిగా ఇచ్చే ప్రయత్నాలు జరుగుతున్నట్లు ప్రచారం వచ్చింది. రెండు సంస్థలతో భారీ ధరకు చర్చలు సాగుతున్నాయని సమాచారం. అయితే ఏ భాష హక్కులు ఎవరికి వెళ్తాయో ఇంకా ప్రకటించలేదు. ఒప్పందం కూడా ఖరారు కాలేదు. గతంలో రాజమౌళి సినిమాలకు వేర్వేరు ఓటీటీల్లో స్ట్రీమింగ్ ఏర్పాట్లు జరిగాయి. ముఖ్యంగా 'ఆర్ఆర్ఆర్' విషయంలో ఈ పద్ధతి బాగా ఉపయోగపడింది. 'ఆర్ఆర్ఆర్' తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ వెర్షన్లను జీ5 తీసుకుంది. హిందీతో పాటు విదేశీ భాషల స్ట్రీమింగ్ హక్కులు నెట్‌ఫ్లిక్స్‌కు వెళ్లాయి. అక్కడ హిందీ వెర్షన్ చూసిన విదేశీ ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. హాలీవుడ్ దర్శకులు కూడా సినిమా గురించి మాట్లాడారు. నెట్‌ఫ్లిక్స్‌లో మొదటి నెలలోనే కోట్లాది గంటల వీక్షణ నమోదైంది. అమెరికాలో సినిమా మరింత మందికి చేరడానికి నెట్‌ఫ్లిక్స్ ఎంతో ఉపయోగపడిందని రాజమౌళి స్వయంగా చెప్పారు. అంతకుముందు 'బాహుబలి' సినిమాలు కూడా భాషను బట్టి వేర్వేరు ఓటీటీల్లో అందుబాటులోకి వచ్చాయి. హిందీ వెర్షన్లు నెట్‌ఫ్లిక్స్‌లో ఉండగా, తెలుగు వెర్షన్లు హాట్‌స్టార్‌లోనూ అందుబాటులో ఉన్నాయి. అయితే 'ఆర్ఆర్ఆర్' విషయంలో వచ్చినంత హాలీవుడ్ రెస్పాన్స్ అప్పట్లో కనిపించలేదు. నెట్‌ఫ్లిక్స్‌లో సినిమా చూసినవాళ్లు ఇతరులకు సూచించడం, విదేశీ విమర్శకులు ప్రశంసించడం కూడా ఉపయోగపడింది. ఆ తర్వాత అమెరికాలో ప్రత్యేక ప్రదర్శనలు జరిగాయి. ఆస్కార్ వరకు వెళ్లిన ప్రయాణంలో ఈ ఆదరణకు కూడా ప్రాధాన్యం ఉంది.

గ్లామర్ ప్రపంచంలో మిడిల్ క్లాస్ మైండ్‌సెట్!

బాలీవుడ్ పరిశ్రమలో స్టార్ హీరోయిన్‌గా కొనసాగుతున్న సెలబ్రిటీల జీవితాలు ఎంతో విలాసవంతంగా ఉంటాయని అంతా భావిస్తుంటారు. అయితే యువ నటి సారా అలీఖాన్ మాత్రం ఇందుకు పూర్తి భిన్నంగా కనిపిస్తుంటారు. స్టార్ కుటుంబం నుంచి వచ్చినా? ముంబై నగరంలో టెంపుల్స్, దర్గాల చుట్టూ తిరుగుతూ ఎంతో సింపుల్‌గా జీవించడం అమ్మడి ప్రత్యేకత. సారా స్నేహితులు సైతం ఎక్కువగా మధ్యతరగతి కుటుంబాల నుంచే ఉండటం గమనార్హం. సారా అలీఖాన్ వ్యక్తిగత జీవితం విషయానికి వస్తే .. తల్లిదండ్రులు విడిపోయినా? తండ్రి నుంచి పూర్తి మద్దతు దక్కుతోంది. అయినా? చిన్నప్పటి నుంచి మిడిల్ క్లాస్ వాతావరణంలో పెరగడంతో సారా ఆలోచనలు ఎంతో ప్రాక్టికల్‌గా ఉంటాయి. పెద్ద సెలబ్రిటీ అయినా? ఆమె ప్రవర్తనలో ఎలాంటి గర్వం కనిపించదు. లగ్జరీ లైఫ్‌స్టైల్‌ను గుడ్డిగా అనుసరించకుండా వాస్తవిక దృక్పథంతో జీవితాన్ని కొనసాగిస్తుంటారు. ఆర్థిక వ్యవహారాల్లో సారా అలీఖాన్ పద్ధతిగా.. స్పష్టమైన ప్రణాళికతో అడుగులు వేస్తుంటారు. విలాసవంతమైన ఖర్చుల విషయంలో పరిమితులు పాటిస్తారు. భవిష్యత్ అవసరాల కోసం చక్కగా సేవింగ్స్ చేసుకోవడంలో ముందుంటారు. సంపాదించిన ప్రతి రూపాయిని ఎక్కడ ఖర్చు చేయాలి? ఎంత దాచుకోవాలి ?అనే విషయాలపై సారాకు స్పష్టమైన అవగాహన ఉంది. మిడిల్ క్లాస్ మెంటాలిటీ నుంచి వచ్చిన అలవాటు కావడంతో.. ఆర్థిక విషయాల్లో సారా బాధ్యతాయుతమైన నిర్ణయాలే తీసుకుంటారు. ముంబైలోని బీచ్‌ల దగ్గర సమయం గడపడం, సాధారణ ప్రదేశాలకు వెళ్లడం సారాకు ఎంతో ఇష్టం. హంగు ఆర్భాటాలకు దూరంగా స్నేహితులతో కలిసి సాధారణ జీవితాన్ని ఆస్వాదించడానికి ఇష్టపడతారు.



క్యాజువల్ లుక్‌లో కుషిత.. స్టైల్ అదుర్స్!

సోషల్ మీడియా రీల్స్‌తో 'చీజ్ బజ్జీ పాప'గా విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకున్న భామ కుషిత కల్లపు. ఇన్‌స్టాగ్రామ్‌లో నిత్యం గ్లామరస్ ఫొటోలు, వీడియోలతో అలరించే ఈ అమ్మడు, తాజాగా తన అక్టోబర్ ఫోటో డంప్ నుంచి ఒక క్లాసీ కార్ సెల్ఫీని షేర్ చేసింది. క్యాజువల్ అండ్ ట్రెండీ లుక్‌లో కుషిత చూపిస్తున్న స్టైలిష్ అప్పీల్ ప్రస్తుతం నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం.. తాజాగా షేర్ చేసిన పిక్‌లో కుషిత కల్లపు ఒక క్యూట్ కార్ సెల్ఫీతో, అలాగే ఆమె తినే ఫుడ్, ట్రావెల్ లో సెల్ఫీతో ఆకట్టుకుంది. బ్లాక్ లేస్ కార్సెట్ టాప్‌పై కోజీ బేజ్ జాకెట్ వేసుకుని, క్యాజువల్ కంఫర్ట్‌ను మోడరన్ ఫ్యాషన్‌తో భలేగా మిక్స్ చేసింది. ఇక రోజీ గ్లో మేకప్, గ్లాసీ లిప్స్, సింపుల్ స్టడ్ ఈరింగ్స్ మరియు లూజ్ హెయిర్‌తో చాలా నేచురల్‌గా, అట్రాక్టివ్‌గా కనిపిస్తోంది. ఆమె షేర్ చేసిన ఈ మినిమల్ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సోషల్ మీడియా రీల్స్ ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకున్న కుషిత కల్లపు, 'చాంగురే బంగారురాజా' మరియు గోపీచంద్ 'రామబాణం' వంటి చిత్రాలలో నటించి గుర్తింపు పొందింది. ఆ తర్వాత 2023లో వచ్చిన 'నీతోనే నేను' చిత్రంలో ఆయేషాగా లీడ్ రోల్‌లో అలరించింది. ఇక 'బాబు నంబర్ 1 బుల్‌షిట్ గై' చిత్రంలో ఫీమేల్ లీడ్‌గా నటించి నటిగా తన సత్తా చాటుకుంది. తన నటనతో ప్రాధాన్యత ఉన్న పాత్రలను ఎంచుకుంటున్న కుషిత, గత ఏడాది ఆహా ఓటీటీలో వచ్చిన 'చిరంజీవ' చిత్రంలో ప్రధాన పాత్ర పోషించింది. అలాగే సూపర్ హిట్ వెబ్ సిరీస్ '3 రోజెస్ సీజన్ 2'లో కొత్త రోజీగా కనిపించి డిజిటల్ ఆడియన్స్ హృదయాలను గెలుచుకుంది. ఇక 'ఇండియన్ పీనల్ లా' చిత్రంతో తమిళ చిత్ర పరిశ్రమలోకి కూడా అధికారికంగా అడుగుపెట్టి తన మార్కెట్‌ను పెంచుకుంది.



Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA